విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

కార్మికుల సమస్యలపై అలుపెరగని జెండా ఏఐటియుసి అజెండా

విశాలాంధ్ర - చిత్తూరు: భారతదేశంలో మొదటి జాతీయ కార్మిక సంఘం ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) అని ఎ ఐ టి యు సి జిల్లా గౌరవాధ్యక్షులు యస్ నాగ రాజు అన్నారు. సోమవారం చిత్తూరులో ఘనంగాఏఐటీయుసి 103వ ఆవిర్భావ దినోత్సవం నిర్వ హించారు. ఏఐటీయూసీ 103 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నగరంలోని ప్రకాశం హై రోడ్ లో ఏఐటీయూసీ సభ దాసరి చంద్ర అధ్యక్షతన సమావేశ ప్రాధాన్యత గురించి ఏఐటియుసి నగర కార్యదర్శి ఏ సత్యమూర్తి కార్మికులకు వివరించారు ఈ సందర్భంగా కార్మికులు స్టీల్ అండ్ సిమెంట్ యూనియన్ జనరల్ హమాలి వర్కర్స్ యూనియన్ పథకాన్ని ఆవిష్కరించి ప్రదర్శనగా సభ స్థలానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ నాగరాజు మాట్లాడారు. 1920 అక్టోబరు 31న బొంబాయిలో స్థాపించబడింది. మొట్ట మొదటి సమావేశం 1920 అక్టోబరు 31న ఎంపైర్ థియేటర్‌లో లాలా లజపతిరాయ్ వ్యవస్థాపక అధ్యక్షుడిగా ప్రారంభమైంది. బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ లాంటి మహా నాయకులు ఏఐటీయూసికి నాయకత్వం వహించారు. ఈ సమావేశంలో భారతదేశం నలుమూలల నుంచి ప్రతినిధులు గా ముఖ్య అతిథులుగా మోతీ లాల్ నెహ్రూ, ఎం.ఎ. జిన్నా, అనీ బిసెంట్, వి.జె. పటేల్, వంటి రాజకీయ నాయకులు పాల్గొ న్నారు. భారతదేశస్వతంత్ర ఉద్యమంలో కార్మిక వర్గం పాల్గొనింది బ్రిటిష్ పాలనలో శ్రామి కులు పని గంటల కోసంపోరాటంచేసి అసువులు భాసి 8 గంటల పని విధానాన్ని సాధించారు. ఆనాటి నుండి ఈనాటి వరకుకార్మికులహక్కులకోసం సంక్షేమం కోసం, కార్మికుల చట్టాల కోసం, రాజీలేనిపోరాటంచేస్తున్నఏకైక సంఘంఏఐటీయూసీ అని కొనియాడారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మికవ్యతిరేక విధానాల పైన తిరుగులేని పోరాటాలు చేస్తున్నదని అన్నారు కోట్లాదిమంది కార్మికులకు శ్రామికులకు అండ ఎర్ర జండా అని అన్నారు. సభలో సిపిఐ నగర కార్యదర్శి గోపీనాథ్, ఏఐటీయూసీ నగర కార్యదర్శి సత్యమూర్తి,మణి, ఆరు ముఖం రెడ్డి, దాసరి చంద్ర, రమాదేవి, విజయ గౌరీ, రఘు, జమ్మిలాటి, కోమల, సుగుణ, వాసు, వినాయక, సుకన్య మాధవి, మనవాళ్లన్, చిత్ర,రాముమూర్తి, డేవిడ్, గోపాల్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రి వద్ద ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - చిత్తూరు: చిత్తూరు ప్రభుత్వ ప్రధాన వైద్యశాల అపోలో వైద్యశాలల యందు ఏఐటియుసి 103వ వ్యవస్థాపక దినోత్సవ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ.పీ .మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎస్. నాగరాజు మాట్లాడుతూ కార్మిక చట్టాల గురించి హక్కుల గురించి వివరంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే .వెంకటేష్ ,ఏపీ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దాసరి చంద్ర ,ఏఐటీయూసీ నగర కార్యదర్శి సత్యమూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ముగ రెడ్డి ,రమాదేవి ,యూనియన్ నాయకులు మణికంఠ ,దామోదర రెడ్డి ,సుబ్రహ్మణ్యం, మునిరత్నం, జయముని కుమార్, అమ్ములు, ఎం .లక్ష్మి, బాలాజీ, తులసిరామ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రరాష్ట్రప్రభుత్వాల తీరుకు నిరసనగా గళంఎత్తిన ఎర్రజెండా

విశాలాంధ్ర - ఎస్ఆర్ పురం: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక పేదల పట్ల అనుసరిస్తున్న వైఖరిని తోజిస్తూ ఏఐటిసి కార్యదర్శి కోదండయ్య ఆధ్వర్యంలో ఉద్యమ బాట చేపట్టడం జరుగుతుందన్నారు మండలంలోని పుల్లూరు క్రాస్ లో సోమవారం 103వ ఏ ఐ టి యు సి ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించండి.. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య కార్మిక వర్గానికి పిలుపు నిచ్చారు దేశంలో మొట్టమొదటిసారిగా 1920 అక్టోబర్ 31వ తారీఖున భారత వాణిజ్య రాజధాని ముంబై నగరంలో పురుడు పోసుకున్నది. ఏఐటియుసి సంగం ఏర్పడిన తర్వాత భారతదేశంలోని కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలు పోరాడి సాధించుకున్న మొనగాడి సంఘం ఏ ఐటియుసి ఒక చావు స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకుంటూనే దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని సంఘటిత పరిచి ఎనిమిది గంటల పని విధానం, బోనసు పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను గ్రాజువిటీ, పని భద్రత అనేక కార్మిక సంక్షేమలను సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ జిల్లా కార్యదర్శి గోవిందు స్వామి, జిల్లా నాయకులు జయ కుమారి, మోహన్, మంజుల స్థానిక ఏఐటీయూసీ నాయకులు ఇందిరాని సురేషు, శేఖర్ చిరంజీవి హర్పదం మణి చిన్నపరెడ్డి కస్తూరి దప్పు కళాకారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : ఏ ఏఐటీయూసీ 13వ ఆవిర్భావ దినోత్సవం జయప్రదం చేయాలని సిపిఐ డివిజన్ కార్యదర్శి మార్కం డేయ పిలుపునిచ్చారు. కార్వేటి నగరంలో బస్టాండ్ కూడలి వద్ద సోమవారం ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం కార్మికులందరూ ఘనంగా నిర్వ హించుకో వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు స్కూల్ ఆయా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జయ కుమారి, ఆటో యూనియన్ మండలాధ్యక్షులు వసంత రాయలు,నాయకులు రాజేష్ పురుషోత్తం, అరుణ,నాగరాజ్, గ్రీన్ అంబాసిడర్ వర్కర్స్ లీడర్స్ మునెమ్మ,,రేణుక,సావిత్రి, మల్లీశ్వరి, డి మునెమ్మ, రామ్ అక్క తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌జిసి గ్రీన్ మాస్టర్ వెంకట సిద్ధులకు ప్రశంసా పత్రం

విశాలాంధ్ర- పులిచెర్ల -కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు జడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నేషనల్ గ్రీన్ కోర్, గ్రీన్ మాస్టర్ వెంకటసిద్ధులు ప్రశంసాపత్రం అందుకున్నారు. పాఠశాల స్థాయిలో మారు తున్న పర్యావరణ పరిస్థితులకు అనుగుణంగా వారిని పర్యావరణ పై అవగాహన కల్పించేందుకు ఢిల్లీకి చెందిన ఇకో ఇండియా నిర్వహించిన ఎన్విరాన్మెంట్ కమ్యూనికేషన్ శిక్షణ కార్యక్రమంలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు ప్రశంసా పత్రం లభించింది. తిరుపతిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఎన్. జి. సి డైరెక్టర్ స్రవంతి వెంకట సిద్ధులుకు ప్రశంస పత్రం అం దజేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డెవలప్మెంట్ సీఈఓ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

భార్యాభర్తపై కారంపూడి చెల్లి కత్తితో దాడి - భర్త మృతి

విశాలాంధ్ర - పుంగనూరు: భార్యాభర్తపై కారంపొడి చెల్లి కత్తితో దాడి చేసిన సంఘటన మండల పరిధిలో చోటుచేసుకుంది కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి మండలంలోని నిక్కుంది గ్రామానికి చెందిన రెడ్డప్ప కుమారుడు దాము25 తన భార్య 23అనురాధతో కలిసి అత్తగారింటికి వెళ్లి తిరిగి ప్రయాణంలో సాయంత్రం ఏడు గంటల సమయంలో తుర్లపల్లి గ్రామ సమీపాన ఉన్న దొనబండ ప్రాంతంలో భార్యాభర్త వస్తుండగా గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు భార్య భర్త పై సినీ పక్కిలో కారంపొడి చెల్లి కత్తితో దాడి చేయగా భర్త దాము 25 అక్కడక్కడ మృతి చెందడం జరిగిందని కుటుంబీకులు తెలిపారు అరుపులు కేకులు పెట్టుకుని భార్య అనురాధ తమ ఇంటికి చేరుకోగా బంధువులంతా సంఘటన స్థలానికి వెళ్ళగా దుండగులు పారిపోవడం జరిగింది ఒక సంవత్సరం క్రితమే మృతుడికి పెళ్లి అయినట్లు తెలిపారుఈ విషయం తెలుసుకున్న పుంగనూరు అర్బన్ సీఐ గంగిరెడ్డి ఎస్సై మోహన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు పంచనామా నిమిత్తం తరలించడం జరిగింది పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు.

అటవీ భూముల రక్షణలో నిర్లక్ష్యం

డి ఎఫ్ ఓ సస్పెండ్

విశాలాంధ్ర - చిత్తూరు: అటవీ భూముల రక్షణలో నిర్లక్ష్యం ప్రదర్శించిన కారణంగా రవిశంకర్ డిఎఫ్ఓను సస్పెండ్ చేస్తూ అటవీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వై మధు సుధన్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు సోమవారం ఈ మేరకు చిత్తూరు జిల్లా కేంద్రానికి ఆదేశాలు అందాయి. గతంలో రామకుప్పం మండల పరిధిలో అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం కోసం కొంత భాగం భూమిని చదును చేసి రోడ్డు ను నిర్మించారు. ఈ రోడ్డు నిర్మాణానికి క్షేత్ర స్థాయి పరిశీలన చేయకుండానే నిర్లక్ష్యం ప్రదర్శించిన కారణంగా రవిశంకర్ ను సస్పెండ్ చేసినట్లు సమాచారం. అటవీ భూములను ప్రజా ప్రయోజనాలకు వినియోగించా లంటే తప్పని సరిగా అటవీ చట్టం ప్రకారం అన్ని రకాల పరిశీలనలు అవసరం అని ప్రిన్సిపల్ సెక్రటరీ సస్పెండ్ నోట్‌లో పొందు పరిచారు.

నిబంధనలు ఉల్లంఘించిన

రిజిస్ట్రేషన్‌లు రద్దుచేయండి: కలెక్టర్

విశాలాంధ్ర ఎఫెక్ట్ / Visalaandhra EFFECT

విశాలాంధ్ర -వెదురుకుప్పం: మండలం లోని ఇనాంకొత్తూరులో ఇటీవల నిబంధనలు ఉల్లంఘించి గ్రామ కంఠం భూమిని రిజిస్ట్రేషన్ చేసారని సెప్టెంబర్ 31 న విశాలాంధ్ర లో "రిజిస్ట్రేషన్ లలో నిబం ధనల ఉల్లంఘన" అన్న శీర్షికన వార్త ప్రచురితమైన విషయం విదితమే. ఈ క్రమంలో జిల్లా పాలనాధికారి హరి నారాయణ స్పందించారు.ఇనాంకొత్తూరు గ్రామ కంఠంలో రిజిస్టర్ అయిన డాక్యుమెంట్లు 2908,2909 నంబర్లు కలిగినవి రద్దు చేయా లని ఆదిశగా చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయితీ అధికారి లక్ష్మి ని ఆదేశించినట్లు ఆమె సోమవారం వివరించారు.ఆ తప్పుడు రిజిస్ట్రేషన్ పై పూర్తి విచారణ జరిపి అధికార దుర్వినియోగం కి పాల్పడిన వారి పై చర్యల నిమిత్తం జిల్లా పాలన అధికారికి నివేదికను సమర్పిస్తామని డీపీఓ చెప్పారు.

విశిష్ట సేవలకు ప్రభుత్వ గుర్తింపు

- చిత్తూరు జిల్లాకు సముచిత గౌరవం

విశాలాంధ్ర - చిత్తూరు: విభిన్న రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్న ఎందరో మహనీయులను వారి సేవలను స్మరించుకో వాలని వారి గొప్పతనాన్ని తెలియజే యాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా వైయస్సార్ లైఫ్ అచీవ్మెంట్, అచీవ్మెంట్ అవార్డులను ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది వ్యవసాయం, కలలు, సాహిత్యం, మహిళా సాధికారికత, విద్య, జర్నలిజం, వైద్యం, పరిశ్రమలు అభివృద్ధిలో అత్యున్నత సేవలు అందించిన వారికి నేడు(నవం బరు 01) సబ్బం అవార్డుల ప్రధానం చేయను న్నారు.రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 01న సన్మానించి ప్రశంసాపత్రం తో పాటు,లైఫ్ అచీవ్ మెంట్ అవార్డుకు 10లక్షలు, అచీవ్ మెంట్ అవార్డుకు 5 లక్షలు బహుకరించడం జరుగనుంది.జిల్లాలోని అరగొండ గ్రామానికి చెంది వైద్యరంగంలో దేశ విదేశాల్లో అత్యుత్తమ సేవలు అందిస్తున్న అపోలో సంస్థల చైర్మన్ ప్రతాప్ సి రెడ్డి కి వైఎస్ అర్ లైఫ్ అచీవ్ మెంట్ అవార్డు,వ్యవసాయ రంగం,మామిడి లో విప్లవాత్మక మార్పులు కు కృషి చేసిన కట్టమంచి బాలకృష్ణ రెడ్డి అచీవ్మెంట్ అవార్డును అందుకోనున్నారు. చిత్తూరు జిల్లాలోని తవనంపల్లి మండలంలో గల అరగొండ గ్రామానికి చెందిన ప్రతాప్ చంద్రా రెడ్డి 1933లో జన్మించి హై స్కూల్ వరకు చిత్తూరు లో చదువుకున్నారు.అనంతరం చెన్నై నగరంలో ఉన్నత చదు వులు చదివిన ఆయన ఎం బి బి ఎస్ తర్వాత చదువులు చదివి విదేశాలకు వెళ్ళడం జరిగింది . 1970సంవత్సరం లో భారత దేశానికి వచ్చిన ఆయన 1983లో చెన్నై లో మొదట అపోలో ఆస్పత్రి ప్రారంభించారు.ఆస్పత్రిలో ప్రధానంగా గుండెజబ్బులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది.అప్పటి నుంచి ఆస్పత్రి స్థాయి అంచలంచెలుగా పెంచి ప్రస్తుతం 17దేశాలలో 73 బ్రాంచీలు ఏర్పాటు చేశారు.రోజు వేలమందికి చికిత్సలు అందిస్తున్నారు. రంగంలో ఆయన చేసిన సేవలకు భారత ప్రభుత్వం 1991లో పద్మభూషణ 2010లో పద్మ విభూషణ అవార్డులను ఇచ్చి సత్కరించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది ఆయనను వైయస్సార్ లైఫ్ అచీవ్మెంట్ అవార్డుకు ఎంపిక చేయడం జరిగింది. కట్టమంచి బాలకృష్ణ రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మ కమైన మార్పులు తీసుకురావడంతో పాటు ఈ రంగం కోసం పలు రచనలు చేయడం జరిగింది. వ్యాపారవేత్తగా ప్రారంభించిన ఆయన జీవితం వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడంతో పాటు, రైతులకు మామిడి పంటల విషయంలో సూచనలు ఇవ్వడంతో పాటు జిల్లాలో మామిడి కి సంబంధించిన పల్ప్ పరిశ్రమలు తీసుకురావడంలో ఆయన పాత్ర కీలకం అయినది. మామిడి కోసం ఎన్నో రచనలను చేసి ఉత్పత్తులను మెరుగైన దిశలో తీసుకొచ్చేందుకు ఎన్నో రచనలు చేయడం జరిగింది. గ్రామాలలో పర్యటించి రైతులను ఉత్తేజపరిచి మామిడి అంటు ప్రాధాన్యతను పెంచి పరిశ్రమల ఆవశ్యకతను తెలియజేయడంలో ఆయన పాత్ర కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆయనను వైయస్సార్ అచీవ్మెంట్ అవార్డుకు ఎంపిక చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధి : వైకాపా

విశాలాంధ్ర-చౌడేపల్లె : అర్హులందరికీ సంక్షేమ పథకాల లబ్ధిని చేకూరుస్తు న్నట్లు మండల వైకాపా ప్రజా ప్రతినిధులు,నాయకులు పేర్కొన్నారు. సోమవారం మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు,రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి సూచనల మేరకు చౌడేపల్లి మండలం,దుర్గసముద్రం పంచాయతీలో డి.రాజులూరు, దాదేపల్లి,బుట్టకపల్లి, యానాది ఇండ్లు,ఎస్సీ కాలనీ తదితర గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఇందులో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ ప్రజా సంకల్ప యాత్ర సందర్భంగా ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తిలకించిన ముఖ్యమంత్రి జగన్ వారి కోసం నవరత్నాలు అనే సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని, వాటిని కుల,మత,రాజకీ యాలకతీతం గా అందజేస్తున్నారని కొనియా డారు.ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిఎ మునితు కారాం,జడ్పిటిసి సభ్యులు ఎన్.దామోదర్ రాజు, మాజీ ఎంపీపీ రుకుణమ్మ, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి,ప్రభుత్వ హాస్పిటల్ చైర్మన్ కళ్యాణ్ భరత్,డైరెక్టర్ లడ్డు రమణ,సర్పంచి సరస్వతి,హరినాథ్,ఎంపీటీసీ వెంకటరమణ,మాజీ ఎంపీటీసీ చెంగారెడ్డి, సర్పంచులు,ఎంపీటీసీలు,కో ఆప్షన్ సభ్యులు శ్రీ సాదిక్ బాషా,సర్పంచ్ సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి,మల్లేశ్వర్ రెడ్డి,రవికుమార్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,నాగ భూషణం రెడ్డి,సాధిక్ బాషా,అల్తాఫ్,సనావుల్లా,జీవన్ రెడ్డి,మండల అధికారులు,సచివాల సిబ్బంది,వాలంటీర్లు,వైయస్ ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ 13వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- నగరి : కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించండి. ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య కార్మిక వర్గానికి పిలుపు, భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1920 అక్టోబర్ 31వ తారీఖున భారత వాణిజ్య రాజధాని ముంబై నగరంలో పురుడు పోసుకున్నది. ఏఐటియుసి సంగం ఏర్పడిన తర్వాత భారతదేశంలోని కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలు పోరాడి సాధించుకున్న మొనగాడి సంఘం ఏ ఐటియుసి ఒక చావు స్వాతంత్ర పోరాటంలో పాలుపంచుకుంటూనే దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని సంఘటిత పరిచి ఎనిమిది గంటల పని విధానం, బోనసు పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను గ్రాజువిటీ, పని భద్రత అనేక కార్మిక సంక్షేమలను సాధించుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి నగిరి మున్సిపల్ కమిషనర్ గారు, డి ఈ శానిటేషన్ ఇన్స్పెక్టర్ గారు పాల్గొన్నారు, తర్వాత నగిరి పట్టణంలోని ఐదు ఆటో స్టాండ్ నందు పతాకావిష్కరణ జరిగింది టవర్ క్లాక్ సెంటర్ దగ్గర జెండా ఆవిష్కరణ జరిగింది, ఏఐటిసి ఈ కార్యక్రమంలో పట్టణ సీనియర్ నాయకులు వేలన్, నాయకులు భాషా మురళి శేఖర్ రాజేంద్ర ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి గోవిందరెడ్డి రాజా నందకుమార్ మని అప్పను బుజ్జి హరి మురుగమ్మ పార్వతి నవో మీ ఎల్లమ్మ పార్వతి సుబ్రహ్మణ్యం సతీషు దసరాద మున్సిపల్ ఆటో టాక్సీ గ్రీన్ అంబాసిడర్ కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఎఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - గంగాధర నెల్లూరు : ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గంగాధర నెల్లూరులోని బస్టాప్ వద్ద ఏఐటియుసి జండాను భవన నిర్మాణ కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు ఎస్ నాగరాజు ఎర్రజెండాను ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమం భవన నిర్మాణ కార్మిక సంఘం గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అధ్యక్షులు కృష్ణమూర్తి వర్కింగ్ ప్రెసిడెంట్ జయ రామ్ మురళి కార్యదర్శి రవి నాయకత్వంలో కార్యక్రమం జరిగింది.ఏఐటీయూసీ 103వ ఆవిర్భావది నోత్సవం సందర్భంగాసం దర్భంగా నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్న కార్మికవ్యతిరేక విధానాల పైన తిరుగులేని పోరాటాలు చేస్తున్నదని అన్నారు కోట్లాదిమంది కార్మికులకు శ్రామికులకు అండ ఎర్ర జండా అని అన్నారు.ఈ కార్యక్రమంలో గంగాదర నెల్లూరు ఏ ఐ టి యు సి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవం

పలమనేరు - విశాలాంధ్ర: మున్సిపాలిటీలోని కీలపట్ల ఆటో స్టాండ్ వద్ద జెండా ఆవిష్కరణ ఘనంగా జరుపుకోవడం జరిగింది. జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా సిపిఐ సీనియర్ నాయకులు చెన్నకేశవులు విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మిక కర్షకహక్కుల కోసం పోరాడే ఏకైక జండా ఏదైనా ఉందంటే అది ఒక్క ఎఐటియుసి మాత్రమే అన్నారు. 8 గంటల పని విధానాన్ని సాధించిన ఘనతఏఐ టియుసిప్రపంచ కార్మికులారా ఏకంకండి అని నినాదంతోమనం ముందుకు రావడం జరిగింది.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల పైననిర్వహిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించడం మన హక్కు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పలమనేరు డివిజన్ కార్యదర్శి మద్దెల సుబ్రహ్మణ్యం, గంగవరం సిపిఐ కార్యదర్శి ఏ గురప్ప,పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు, మున్సిపాలిటీ శ్రీనివాసులు, మురళి, నాయకులు రామ్మూర్తి, నాగమ్మ, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

కౌండిన్య నదిపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

పలమనేరు - విశాలాంధ్ర: రూరల్ మండలంలోని ముసలిమడుగు గ్రామ సమీపంలో ఉన్న కౌండిణ్యానదిపై బ్రిడ్జి నిర్మించి రాకపోకలు రవాణా సోకర్యం కూడా వెంటనే ఏర్పాటు చేయాలని ఏటిగడ్డ యానా దులు రైతులు కలసి 30 మంది పైన జిల్లారైతు నేత ఉమాపతి నాయు డు ఆద్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట దర్నా కార్యక్రమం చేపట్టి నా అనంతరం యానాదులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో యానాది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కనుల పండుగగా రుద్రాభిషేకం

విశాలాంధ్ర- పాలసముద్రం: మండలంలోని రాచపాలెం గ్రామంలో వెలసిన బాల గురునాథేశ్వర స్వామి ఆలయంలో సోమవారం నాడు కార్తీక సోమవారం పురస్కరించుకొని స్వామివారికి ఎంతో వైభవంగా రుద్రాభిషేకం నిర్వహించారు ఇందులో భాగంగా ఉద యం ఆలయాన్ని శుభ్రపరిచి దీప ధూపాలతో స్వామివారిని ప్రత్యేక పూలతో విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సుందరంగా అలంకరించారు తర్వాతఈపూజా కార్యక్రమంలో చుట్టు పక్కల గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు తర్వాత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పీహెచ్సీలలో అదనపు వైద్యాధికారుల నియామకం

విశాలాంధ్ర - రామకుప్పం: మండల పరిధిలోని విజలాపురం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మరియు మండల కేంద్రమైన రామకుప్పం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లో రాష్ట్ర ప్రభుత్వం అదనపు వైద్యాధికారులను నియమించింది రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ (కుటుంబ డాక్టర్) కార్యక్రమంలో భాగంగా విజలాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్ సాదియా ను అదేవిధంగా మండల కేంద్రమైన రామకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ జగదీష్ మరియు బాలాజీ లను సోమవారం నియమించడం జరిగిందని అక్కడ విధులు నిర్వహిస్తున్న వైద్యాధికారులు నేత్ర మరియు అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన వైద్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ డాక్టర్లుగా నియమించినందుకు ప్రజలకు అందుబాటులో ఉండి వ వైద్య సేవలు అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని పేర్కొన్నారు కార్యక్రమంలో డాక్టర్లు అల్తాఫ్ హుస్సేన్ ,నేత్ర, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

44 కార్మిక చట్టాల కోసం దేశవ్యాప్త ఉద్యమం

- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. జనార్దన్

విశాలాంధ్ర - పుంగనూరు: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పోరాడి సాధిం చుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగుకు కుదించాలని కుటిల య త్నం చేస్తుందని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కార్మికులే తగు బుద్ధి చెప్పి సాగనంపతారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. జనార్ధన్ పేర్కొన్నారు. సోమవారం పుంగనూరు మున్సిపల్ కార్యాలయం వద్ద ఏఐటీయుసి 103వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎర్రజెండా ఎగరవేసి వేశారు. ఐయఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం ఉద్యమంలో కార్మిక సంఘాన్ని మొట్టమొదట స్థాపించి దేశ వ్యాప్తంగా కార్మికుల ప్రయోజనాల కు, వాళ్ల సంక్షేమం కోసం ఎన్నో చట్టా లు తీసుకుని వచ్చిందని పేర్కొన్నారు. కనీస వేతనాలు, బోనస్ చట్టం బేరసారాల హక్కుతో పాటు పలు చట్టాలను తీసికు రాగా నేడు వాటిని రద్దు చేస్తూ కార్మిక వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కాంట్రాక్టు కార్మికు లకు సరైన వేతనా లను అమలు చేయక వెట్టిచాకిరి చేయించుకొన్న దని , మునిసిపల్ కార్మికుల విషయం లో ప్రభుత్వ తీరే నిదర్శనం అన్నారు.. మునిసిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని,, ఇంటి స్థలాలు అందజేయాలని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్ర మంలో సిపిఐ పట్టణ కార్య దర్శికె.రామ్మూర్తి,,యూనియన్‌కార్యదర్శి,,టి.రెడ్డిశేఖర్,రెడ్డెప్ప,టి.సుమన్‌టి.శివశంకర్,సి.ఎ ార్వతమ్మ,టి.నారాయణ,టి.చంద్ర,,రెడ్డెమ్మ,,ఈశ్వరమ్మ, శంకర్,, తదితరులు పాల్గొన్నారు.

నూతన బస్ సర్వీసును ప్రారంభించిన శాసనసభ్యులు



విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నందు పుంగనూరు నుండి వ య కట్పిరి బోయకొండ మీదుగా ఎల్లారు బైలు కు నూతన బస్ సర్వీసును సోమవారం రోజున తంబాలపల్లి శాసనసభ్యులు పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి ప్రారంభించడం జరిగింది వైయస్సార్ పార్టీ అధికారంలోకి రావడంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడంతో పుంగనూరు శాసనసభ్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాష్ట్ర మంత్రివర్యులు కావడంతో పుంగనూరు ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరిగిందని అందులో భాగంగా పుంగ నూరు ఆర్టీసీ డిపోను ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన బస్ సర్వీసులను ప్రారంభించడం జరిగిందని తద్వారా అనేక మంది ప్రయాణికులకు ఈ బస్సు సర్వీసులు ఎంతో ఉపయో గకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సా ర్సీపి ఆర్టీసీ మద్దూర్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జయరాం రెడ్డిరాష్ట్ర జానపద కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం మూడ చైర్మన్ వెంకట్ రెడ్డి యాదవ్ ఎంపీపీ భాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ నాగరాజు రెడ్డి రాష్ట్ర వైసీపీ ప్రధాన కార్యదర్శి నల్ల బాల చంద్రారెడ్డి యాదవ్ రాజంపేట పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్.వి.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు

విశాలాంధ్ర - పుంగనూరు: పుంగనూరు మండలం, చదళ్ల గ్రామ నివాసి ప్రముఖ యువ పారిశ్రామిక వేత్త ఎన్. వేణుగోపాల్ రెడ్డి మరియు వారి మిత్ర బృందం తో కలిసి ఏర్పాటు చేసిన సేవ సంస్థ ఎన్.వి. ఆర్. ట్రస్ట్ తరపున సోమవారం రోజు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. చౌడేపల్లి మండలం కాటిపేరి గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయానికి గ్రామ పెద్దలకు 20000(ఇరవై వేలు) అందజేయడం జరిగింది, పుంగనూరుమండలం మార్లపల్లి దగ్గరలో బోడిబండ దగ్గర నిర్మిస్తున్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం కొరకు తమ వంతుగా 25000(ఇరవై ఐదు వేలు) ఇవ్వడం జరిగింది, పుంగనూరు మండలం గొల్లపల్లిలో యువకుని చెవి ఆపరేషన్ కొరకు తమ వంతుగా 10000 వేలు అందజే యడంజరిగింది.ఎన్.వి.ఆర్. ట్రస్ట్ అధినేత ఎన్. వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, కష్టంలో ఉన్న పేద ప్రజలకు ఎన్.వి.ఆర్. ట్రస్ట్ ద్వారా ఏదో ఒక విధంగా వారికి చేయూతనివ్వడం తనవంతుధర్మంఅని,దేవుడిదయ, ప్రజల ఆశీర్వాదాలతో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపడుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎన్.వి. ఆర్. ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి శివకుమార్ రెడ్డి, నరేంద్ర రెడ్డి, జయ పాల్ రెడ్డి, శంకర్ రెడ్డి, చంద్ర మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, సందీప్ రెడ్డి, వెంకట రెడ్డి, మహేష్ రెడ్డి మరియు మిత్రులు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంపై వచ్చిన ఆరోపణలు అవాస్తవాలు: సీపీఐ

విశాలాంధ్ర - గంగవరం: మండలంలోని కొత్తపల్లి పంచాయతీకి చేరిన కోనపరెడ్డిపల్లి అంగన్వాడి కేంద్రంపై వచ్చిన ఆరోపణల్లో అవాస్తవాలేనని ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు. అంగన్వాడి వర్కర్ మాకొద్దు అంటూ ఓ పత్రికలో, సిడిపిఓ కు ఇచ్చిన ఫిర్యాదులపై జాతీయ మానవ హక్కులు సంఘం, మాల మహానాడు, సిపిఐ, అంగన్వాడి యూనియన్ నాయకులు సోమవారం గ్రామాన్ని సందర్శించి జరిగిన విషయాలపై గ్రామ స్తులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ గ్రామంలో మినీ అంగన్వాడి వర్కర్ గా నాగరత్న విధుల్లో చేరినప్పటి నుండి కేంద్రం నిర్వహణలోనూ, ప్రభుత్వం నుండి అందుతున్న పౌష్టికాహారాన్ని అందించడంలో ఎక్కడ అవకతవకులు లేవని గ్రామస్తులు నిర్ధారించారని తెలిపారు. పలమనేర్ ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్ రెండు పర్యాయాలు సందర్శించి, రికార్డులను సైతం పరిశీలించినా ఎటు వంటి అవకతవకలు లేవని, అధికారుల సమక్షంలోనే గ్రామస్తులు పౌష్టికాహారం సమయా నికి అందిస్తున్నారని లిఖితపూర్వకంగా సంతకాలు చేసి సమర్పించినా గిట్టని వారు అవాస్త వాలను, వాస్తవాలుగా చిత్రీకరించి ఆరోపించడం సరికాదన్నారు. గ్రామంలో ఇద్దరూ వ్యక్తులకు సంబంధించిన ఇంటి స్థల వివాదాన్ని పిల్లల భవిష్యత్తు కోసం అక్షరాలు నేర్పు తున్న అంగన్వాడి వర్కర్ పై బురద జల్లడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. గ్రామ సమస్యను గ్రామంలోనేచర్చించుకోవాలే తప్ప అవాస్తవాలతో వీధిన పడితే గ్రామం పరువు పోతుందని సూచించారు. కొంతమంది ఆదిపత్యం కోసం దళితుల మధ్య చిచ్చులు పెట్టి ఘర్షణలకు ప్రోత్సహిస్తారని అటువంటి వారి ఉచ్చులో పడకుండా దళితులందరూ అభివృద్ధి బాటలో నడవడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ మానవ హక్కులు జిల్లా అధ్యక్షులు డి వి మునిరతం, మాల మహానాడు రాష్ట్ర నాయకులు యమల సుదర్శన్, మానవ హక్కుల జిల్లా సహాయ కార్యదర్శి వేలయుధం, అంగన్వాడి యూనియన్ లీడర్ సరస్వతి, సిపిఐ నాయకులు చెన్నకేశవులు, సుబ్రహ్మణ్యం పార్థసారథి, రవికుమార్, గుండా మనోహర్, మోహన్ బాబు, తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

జీవో 52ను రద్దు చేయాలని నిరసన

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 52 జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన సంఘాల సభ్యులు సోమవారం రోజున అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాణావత్ మునీంద్ర నాయక్ మాట్లాడుతూ 40 లక్షల జనాభా ఉన్న బోయలను ఎస్టీ జాబితాలో చేర్చడం వలన 32 లక్షల మంది గిరిజన జాతులకు అన్యాయం జరుగు తుందని తెలియజేశారు అన్ని విధాల అభివృద్ధి చెంది బిసిఏ జాబితాలో ఉన్న బోయలను ఎస్టీ జాబితాలలో చర్చేందుకు చేస్తున్న ప్రయత్నాలను విరమించుకొని జీవో నెంబర్ 52 నురద్దుచేయాలని కోరుతున్నామన్నారు జీవో రద్దు చేయకుండా ప్రభుత్వం ముందుకు వెళ్తే రాష్ట్రవ్యాప్తంగా గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామన్నారు అనం తరం తాసిల్దార్ వెంకట్రాయులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులునాగేనాయక్‌భానుప్రసాద్‌గిరిజనసంఘంనాయకులు పాల్గొన్నారు.

పశువులకు సకాలంలో వైద్యం అందించండి: హెచ్.బి డిప్యూటీ డైరెక్టర్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పశువులకు వైద్యం సకాలంలో అందించాలని అనిమల్ హస్బెండ్రి డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ గౌడ్ అన్నారు.సోమవారం ఆర్కేయం పురం,పచ్చి కాపల్లం పశు వైద్యశాలలు సందర్శించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు సీసనల్ వ్యాధులు పట్ల ముందస్తుగా రైతులకు అవగాహన కల్పించి సకాలంలో వైద్యం అందించాలని అన్నారు.కాగా పచ్చికాపల్లం పశువైద్యశాల కు ఆసుపత్రి పేరు కూడ బోర్డ్ పెట్టలేదని వెంటనే బోర్డ్ పెట్టాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో పశువైద్యులు,సిబ్బంది పాల్గొన్నారు.

గుళికలు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

విశాలాంధ్ర - కార్వేటినగరం: గుళికల మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కోదండరామాపురం వద్ద ఓ మామిడి తోటలో సోమవారం చోటు చేసుకుంది.ఎస్.ఐ. దస్తగిరి కథనం మేరకు వివరాలిలా... రామచంద్రాపురం మండలం రాయల చెరువు గ్రామానికి చెందిన చిరంజీవి (53), భార్య ఎల్లమ్మతో కలిసి కార్వేట నగరం మండల పరిధిలోని కోదండారాపురం గ్రామం వద్ద ఓ రైతుల మామిడి తోటలో కాపులు ఉంటున్నరు. అయితే ఆదివారం రాత్రి భార్య భర్తల మధ్య గొడవ జరగడంతో భార్య ఎల్లమ్మ అలిగి వెళ్లి పోవడంతో మనస్తాపానికి గురైన చిరంజీవి సోమవారం గుళికల మందు తాగి ఆత్మ యత్నానికి పాల్పపద్దాడు. గుర్తించిన స్థానికులు పోలీసులకు సమా చారం అందించడంతో సంఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం తిరుపతికి తరలించారు. అయితే అతను మార్గ మధ్యలోనే మృతి చెందినట్లు ఎస్.ఐ పేర్కొన్నారు. దీంతో కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని పౌరసరఫరాల గోదాంలో పనిచేసే హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం ఏఐటీయూసీ 103వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అయ్యప్ప ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అక్టోబర్ 31న దేశ వాణిజ్య రాజధాని ముంబయి నగరంలో ఏఐట ీయూసీ పురుడు పోసుకుందాన్నారు. కార్మిక హక్కుల కోసం వారి జీవనప్ర మాణాలు మెరుగు దల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తాం దన్నారు. ఈ కార్యక్రమంలో గిరి, రుక్కు, దయాకర్ నాయుడు, సుబ్ర హ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర - పాకాల : ఏఐటియుసి 103వ ఆవిర్భావ దినోత్సవాన్ని పాకాల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ చంద్రగిరి నియోజకవర్గ ఉపాధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ సహాయ కార్యదర్శి షబ్బీర్ ఆటో యూనియన్ నాయకులు వాసు, చిన్ని , విశ్వనాధంఆచారి ,షాహీర్ , సునీల్ , రాము , గోపి మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు ఇంటి స్థలాలు మంజూరుచేయాలి: సిపిఐ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి మండలంలో యుందు సుబ్బానా యుడు కండిగ, కేపీ మెట్ట, తొండమనాడు ఎగువీధి దిగువీధి, భగత్ సింగ్ కాలనీ, అమ్మపాలెం తదితర గ్రామాల్లో ఉన్నటువంటి అర్హులైన నిరుపేదలకు ఇంటి స్థలాలు సాగు భూములు మంజూరు చేయాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన సిపిఐ ఏరియా నాయకులు జనమాల గురవయ్య, మించల శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా అర్హులైన నిరుపేదలు ఇంటి స్థలాలు సాగు భూములు ఇవ్వాలని పోరాటం చేస్తున్న ఈనాటికి పేదలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. నిరు పేదలకు ఉండడానికి గూడు, సాగు చేయ డానికి సాగుభూమి లేక వ్యవసాయ కూలిపై ఆధారపడి జీవిస్తున్నారని మండిపడ్డారు. అనంతరం తాసిల్దార్ జరీనా బేగంకి వినతి పత్రం అందజేశారు. పది రోజులలో సమస్యలను పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల కార్య దర్శి రుద్రపాక శ్రీనివాసులు, రాజయ్య, వినా యక, పోలయ్య, రత్నమ్మ, సుబ్బు, మోహన్, మాధవయ్య, పెంచలయ్య, రాగమ్మ, వెంకటమ్మ, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

నగరిలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించండి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య కార్మిక వర్గానికి పిలుపు పుత్తూరు టౌన్ పుత్తూరు నగిరి నియోజకవర్గంలోభారతదేశంలోమొట్టమొదటిసారిగా 1920 అక్టోబర్ 31వ తారీఖున భారత వాణిజ్య రాజధాని ముంబై నగరంలో పురుడు పోసుకున్నది. ఏఐటియుసి సంఘం ఏర్పడిన తర్వాత భారత దేశంలోని కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలు పోరాడి సాధించుకున్న మొనగాడి సంఘం ఏ ఐటియుసి ఒక చావు స్వాతంత్ర పోరాటంలో పాలువంచుకుంటూనే దేశంలో ఉన్న కార్మిక వర్గాన్ని సంఘటిత పరిచి ఎనిమిది గంటల పని విధానం,బోనసు పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను గ్రాజువిటీ, పని భద్రత అనేక కార్మిక సంక్షేమలను సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నగిరి మున్సిపల్ కమిషనర్ డి ఈ శానిటేషన్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు, తర్వాత నగిరి పట్టణంలోని ఐదు ఆటో స్టాండ్ నందుపతాకా విష్కరణ జరిగింది టవర్ క్లాక్ సెంటర్ దగ్గర జెండా ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమంలో పుత్తూరు పట్టణం కార్యదర్శి డి మహేష్ భవన నిర్మాణ అధ్యక్షులు చంద్రబాబు చిరంజీవి ఏఐటియుసి పట్టణ సీనియర్ నాయకులు వేలన్, నాయకులు భాషా మురళి శేఖర్ రాజేంద్ర ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు రవి గోవిందరెడ్డి రాజా నందకుమార్ మని అప్పను బుజ్జి హరి మురుగమ్మ పార్వతి నవో మీ ఎల్లమ్మ పార్వతి సుబ్రహ్మణ్యం సతీషు దసరాద మున్సిపల్ ఆటో టాక్సీ గ్రీన్ అంబాసిడర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

యువత ఊరికి ఆదర్శవంతంగా ఉండాలి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : చదువుతున్న విద్యార్థులు ఊరికి ఆదర్శవంతంగా నడుచుకునే విధంగా ప్రవర్తించాలని ఎస్సై మంజు నాథరెడ్డి తెలిపారు. మండలంలోని కాటూరు గ్రామంలో ఆదివారం రాత్రి గ్రామస్తులకు పలు విషయాలు పై అవగాహన కల్పించారు, గ్రామ ప్రజలతో ముఖాముఖిగా మాట్లాడి గ్రామంలోని సమస్యలను తెలుసుకు న్నారు, "యాప్ లోన్" లపై ఆసక్తి చూపకూడదన్నారు, మోసపూరితమైన మాటలు చెప్పే వ్యక్తు మోసపో కూడదన్నారు గ్రామాల్లోకి గుర్తు తెలియని వ్యక్తులు, కొత్తవారు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని. ముఖ్యంగా యువత పెడదారిన పడకుండా జాగ్రత్త పడాలని కోరారు. ఈయన వెంట సిబ్బంది పాల్గొన్నారు.

రజకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

విశాలాంధ్ర- తొట్టంబేడు: అన్ని రంగాల్లో వెనుకబడిన రజకులకు ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం నాయకులు రాచేటి సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి చేశారు. రజక సంఘం నేతలు సోమవారం తొట్టంబేడు తహసీల్దారు ఎర్రంరెడ్డి సుధీర్ రెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు రాచేటి సుబ్రహ్మణ్యం మాట్లాడు తూ.. .రాష్ట్రంలో రజకులు అన్ని రంగాల్లో బాగా వెనుకబడి ఉన్నారన్నారు. వారు అభివృద్ధి చెందాలంటే ఎస్టీ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉంద న్నారు. రాష్ట్రంలో రజకులపైన దాడులు, గ్రామ బహిష్కరణలు, రజక మహిళలపై వేధింపులు, అత్యాచారాలు వంటి అనేకమైన దుర్మా ర్గాలు జరుగుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఏపీలో రజకులు వెనుకబడి ఉన్నప్పటికీ వారి సంక్షేమం కోసం ప్రభుత్వాలు పట్టించుకో కపోవడం బాధాకర మన్నారు. రజకుల చిరకాల వాంఛ అయిన ఎస్టీ జాబి తాలో చేర్చే అంశాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించాలని కోరారు. ప్రతి గ్రామంలో ఒక ఎకరా భూమిని రజకుల కోసం కేటాయించి దోబీ ఘా ట్లు, కమ్యూనిటీ భవనాలను నిర్మించాలని కోరారు. అన్యాక్రాం తమైన రజక భూములను పునరుద్ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు మునస్వామి, బాల, జయశ్యామ్, కుమార్, తొండమనాడు సుబ్రమణ్యం, దొడ్డుపల్లి అశోక్, వెంకట ముని, వరాలు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులకు తక్షణమే పెండింగ్లో ఉన్న డబ్బులు చెల్లించాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి

విశాలాంధ్ర- తిరుపతి: నగర కేంద్రమైన సోమవారం తిరుపతి అర్బన్ ఎమ్మార్వో కార్యాలయం అగ్రిగోల్డ్ బాధితులు ఉదయం 11 గంటలకు ధర్నా నిర్వహించారు ఈ ధర్నాని ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి పి మురళి అగ్రిగోల్డ్ యూనియన్ నాయకులు బెల్లంకొండ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా అగ్రిగోల్డ్ బాధితులు రావలసిన డబ్బులు కోసం పోరాటాలు నిర్వహిస్తూ ఉన్న రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిముకు నీరెక్కినట్టుగా వ్యవహరిస్తూ ఉన్నదని ఆరోపించారు ఇప్పటికీ అగ్రిగోల్డ్ బాధితులైనటువంటి ఏజెంట్లు ఆత్మహత్యలు చేసుకుని చనిపోతావున్న రాష్ట్ర ప్రభుత్వానికి తనికిచ్చరని ఆవేదన వ్యక్తం చేశారు రోజులు గడుస్తా ఉన్న అగ్రిగోల్డ్ బాధి తులకు న్యాయం జరగలేదు కాబట్టి అందుకోసమే ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆదివారంలో మండల కార్యాలల్లో నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టామని ఇప్పటికీ పరిష్కారం కాకపోతే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అగ్రిగోల్డ్ బాధితులను సమీకరించి చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎకో గ్రీన్ ఫీల్డ్స్ అధ్యక్షులు జయచంద్ర గారు, స్టేట్ కమిటి మెంబర్ కే జయంతి,గారు గంగయ్య కే మునిశంకర్ లక్ష్మీదేవి, ఈశ్వరయ్యా,హరినాథ్ రెడ్డి, సుశీల, తది తరులు పాల్గొన్నారు,చంద్రగిరి మండలం లో బెల్లం కొండ శ్రీనివాస్ , కే గంగయ్య, పూల రవి, తది తరులు పాల్గొన్నారు.రేణిగుంట, మండలములో కే జయచంద్ర, బాలాజీ లక్ష్మి దేవమ్మ తది తరులు పాల్గొన్నారు, అగ్రిగోల్డ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరడం జరిగింది.

ఎస్పీ చేతుల మీదుగా మెమొంటోను అందుకున్న శంకరయ్య

విశాలాంధ్ర - చిట్టమూరు : చిట్టమూరుపోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న పీసీ 2522 శంకరయ్య కు శనివారం తిరుపతిలో సమావేశంలో జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా మెమొంటోను అందజేశారు.2022 పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా స్థాయిలో జరిగిన వాక్చృత్య పోటీలలో మహిళా భద్రత లో పోలీస్ అన్నదానిపై చిట్టమూరు పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న శంకరయ్య కు జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి ప్రకటించి మెమొంటోను మూడు వేల రూపాయల నగదును అందజేశారు. ఈ సందర్భంగా చిట్టమూరు పోలీస్ స్టేషన్ ఎస్ఐ గోపి సిబ్బంది శంకరయ్య అభినందించారు.

రజకులను ఎస్ జాబితాలో చేర్చాలి

- తహసీల్దార్కు ఆంధ్రప్రదేశ్
రజక కుల వృత్తుల సమైక్య సంఘం నాయకులు వినతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : రజకులను ఎస్ జాబితాలో చేర్చాలని కోరుతూ శ్రీకాళహస్తి పట్టణంలోని తాసిల్దార్కు ఆంధ్రప్రదేశ్ రజక కుల వృత్తుల సమైక్య సంఘం నాయకులు సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు సంజాకుల మురళీకృష్ణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని రజక సంఘాల పిలుపు మేరకు రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా తహసిల్దార్ కార్యాలయం నందు వినతి పత్రాలు సమర్పించడంలో భాగంగా శ్రీకాళహస్తి తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం సమర్పించడం జరిగిందన్నారు. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి అప్పటి ఉమ్మడి రాజధాని అయిన హైదరాబాద్ జరిగిన రజక మహా గర్జన ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేర్చుతామంటూ హామీ ఇచ్చారని తెలిపారు. ఆయన లేకపోవడంతో ఆ కార్యాచరణను పూర్తిగా వదిలేశారని, ఆయన తనయుడైన జగన్ మోహన్ రెడ్డి అయినా తమ బాధలను గుర్తించి తమకు రక్షణ, భద్రత కల్పించే విధంగా తమకు ఎస్సీ సదా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంజాకుల బాలసుబ్రమణ్యం, మురళి, రాచేటి సుబ్రహ్మణ్యం, హరి, బాబు, ప్రేమ, రేవతి, మూర్తి, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

పాకాల విద్యార్థికి జిల్లా స్థాయి అవార్డు

విశాలాంధ్ర -పాకాల : పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా తిరుపతి జిల్లా పోలీసులు నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 9వ తరగతి చదువుతున్న జస్వంత్ అనే విద్యార్థి ప్రథమ బహుమతి అందుకున్నాడు. మారుతున్న కాలంలో పోలీసుల పాత్ర అనే విషయంపై నిర్వహించిన వ్యాసరచన పోటీలలో జస్వంత్ ప్రథమ బహుమతి అందుకున్నాడు. ప్రథమ బహుమతి పొందిన జస్వంత్ కు జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి 5000 నగదు తో పాటు మెమొంటోను అందజేశారు. వ్యాసరచన పోటీలలో ప్రథమ బహుమతి అందుకున్న విద్యార్థిని ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ బాబు మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎంపీపీ

విశాలాంధ్ర -తిరుపతిరూరల్ : అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్క లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు తిరుపతి రూరల్ ఎంపీపీ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పష్టం చేశారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి ఎటువంటి సిఫార్సు అవసరం లేకుండా కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే దిశగా చర్యలు చేపట్టారన్నారు. సోమవారం 15వ రోజు గడప గడపకు మహా పాదయాత్రలో అడుగడుగునా చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి ప్రజలు నీరాజనం పలికారు. బ్రాహ్మణపట్టు పంచాయతీలోని కొత్తూరు గ్రామం నుంచి గడప గడపకు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నాగజ్యోతి, ఉప సర్పంచ్ హైమవతి, ఎంపీటీసీ యోగానంద రెడ్డి, మాజీ సర్పంచ్ తండ్లం సుబ్రమణ్యం రెడ్డి, ఎంపీటీసీ -2 ఇంద్రాణి, ఇంద్రముని, మునస్వామి రెడ్డి, రవిచంద్ర, గిరిధర్ రెడ్డి, రామ్మూర్తి యాదవ్, దొరశ్యామి యాదవ్, దామోదరం, జయచంద్ర, తిమ్మారెడ్డి, గోపాల్, రామకృష్ణ నాయుడు, చిరంజీవి నాయుడు, సుబ్రమణ్యం నాయుడు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వినూత్న తెగుళ్ల యాజమాన్య పద్ధతులను రైతులకు అందించాలి

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం దినదినాభివృద్ధి చెందుతున్న ఆధునిక పోటీ ప్రపంచంలో వినూత్న తెగుళ్ల యాజమాన్య పద్ధతులను రైతులకు అందించాల్సిన బాధ్యత పరిశోధకులపై ఉందని తిరుపతి ఐజర్ అధ్యాపకులు ఆచార్య రమేష్ వి. శౌంతి పేర్కొన్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఫైటో ఫాథలాజికల్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో 'ఫైటో ఫాథలాజి ఫర్ సస్టైనబుల్ డిసీస్ మేనేజ్మెంట్ అండ్ ఫుడ్ సెక్యూరిటీ' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా సంస్థ నందలి శంకర్ రెడ్డి సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో సెంట్రల్జోన్అధ్యక్షులు డాక్టర్ కె. శేష కిరణ్, కౌన్సిలర్ డాక్టర్ ఎంకే జ్యోత్స్న, అధ్యాపకులు, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కార్మికుల చట్టాలను అమలు చేయాలి

విశాలాంధ్ర - వెంకటగిరి : ఏఐటీయూసీ 103వ జెండా ఆవిష్కరణ జయప్రదం తిరుపతి జిల్లా వెంకటగిరి మున్సిపల్ కార్మికులు మున్సిపల్ ఆఫీస్ ఎదుట మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కల్లూరు జాన్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్ర ంమంలో నాయకులు కల్లూరు జాన్ మాట్లాడుతూ1920 సంవత్సరమున ముంబై నగరంలో జెండా ఆవిష్కరణ జరిగింది నాడు లాలా లజపతిరాయ్ బాలగంగాధర్ తిల క్ సుభాష్ చంద్రబోస్ వి వి గిరి దివాన్ చమన్ లాల్ జోసఫ్ బాప్టిస్టా తదితర జాతీయ నాయకులు నాయకత్వం వహించారు నాటినుంచి నేటి వరకు కార్మికుల కోసం నిరంతరం కార్మిక చట్టాలు అమలు కోసం పోరా డుతూ ఉన్నది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో . బాలాజీ నరేష్. రాజేష్ . రవి సుబ్రహ్మణ్యం నాగేశ్వరావు. ఈశ్వరయ్య సుధాకర్ చంద్ర మురళి సుభాషిని మాధవి లత వెంకటేశ్వర్లు అంకయ్య పాల్గొన్నారు.

చంద్రిత కుటుంబానికి న్యాయం జరగాలన్నదే మాఉద్దేశ్యం : బొజ్జలవెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: చంద్రిత కుటుంబానికి న్యాయం చేయాలన్నదే తమ ఉద్దేశ్యమని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి చెప్పారు. ఈ మేరకు ఆయన సోమవారం మీడియాకు ఒక వీడియో సందేశం పంపారు. ఇంత కాలం అదృశ్యమైన చంద్రిత, చంద్రశేఖర్ తాము బతికే ఉండటం తమకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందన్నారు. చంద్రిత తల్లిదండ్రులు లలితమ్మ, ఠాగూర్ లు మొదట శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి వద్దకు వెళ్లారని... అక్కడ ఆయన సరిగా స్పందించక పోవడంతో వారు టీడీపీని ఆశ్రయించారన్నారు. ఓ ఆడబిడ్డ కుటుంబానికి న్యాయం చేయాలనే మంచి మనసుతో తమ పార్టీ నేతలు ధర్నా చేశారన్నారు. ఈ ధర్నాలో జనసేన వారు కూడా పాల్గొన్నారన్నారు. ఆ రోజు జరిగిన ధర్నాలో తాను పాల్గొన లేదన్నారు. చంద్రిత తల్లిదండ్రులు తమను ఆశ్రయించినందునే తమ పార్టీ ఈ ఆందోళన చేశారన్నారు. చంద్రిత కుటుంబానికి న్యాయం చేయాలని తాను కూడా డిమాండు చేసిన మాట వాస్తవమేనని ఆయన చెప్పారు. ఓ రాజకీయ పార్టీ నాయకుడిగా ఉంటూ... ప్రజా క్షేత్రంలో ఉన్నపుడు ప్రజల పక్షాన నిలబడాల్సిన అవసరం ఉంటుందన్నారు. కవీబీపురం మండలం కోవనూరు సమీపంలో తెలుగుగంగ కాలువలో దొరికిన యువతి శవం... ఏర్పేడు మండలం అంజిమేడు సమీపంలో బండమాను వాగులో దొరికిన యువకుని శవం ఎవరిదో తేల్చాల్సిన బాధ్యత పోలీసులపై ఉందన్నారు. ఈ విషయంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి కూడా చొరవ తీసుకుని పోలీసులచే విచారణ జరిపించాలని ఆయన సూచించారు.

అగ్రిగోల్డ్ బాధితులకు వెంటనే న్యాయం చేయాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని బాధితులు డిమాండు చేశారు. ఈ మేరకు వారు సోమవారం శ్రీకాళహస్తి తహసీల్దారు జరీనా బేగంకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెంట్ల అసోసియేషన్ ఆధ్వ ర్యంలో విజ్ఞాపన పత్రం ఇస్తున్నట్లు తెలిపారు. .ఏలూరు కోర్టులో ఉన్న అగ్రిగోల్డ్ కేసులో ప్రభుత్వ లాయర్ చొరవ తీసుకుని త్వరగా పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. రూ. 20 వేలు పై బడిన ఖాతాదారులకు వెంటనే పూర్తిగా చెల్లింపు లు చేయాలన్నారు. చెక్కులు బౌన్స్ అయిన ఖాతాదారులకు వెంటనే చెల్లింపులు చేయాలని కోరారు. ఒక వ్యక్తి కి ఎన్ని ఖాతాలున్నా అన్నింటికి పూర్తిగా చెల్లింపు చేయా లన్నారు. రూ.20 వేల లోపు పేద ఖాతాదారులకు వెంటనే చెల్లింపు లు చేయాలన్నారు. కస్టమర్ ల ఒత్తిడిని తట్టుకోలేక అప్పులు చేసి డబ్బులు చెల్లించి న ఏజెంట్ లకు నేరుగా ఆ సొమ్ము చెల్లించాలన్నారు. అన్యాక్రాంతం మవుతున్న అగ్రిగోల్డ్ ఆస్తుల ను పరిరక్షించాలని కోరారు. వివిధ వెంచర్ లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసి ప్లాట్లు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి సురేష్ , గంగాధర్ , సదాశివ, రామచంద్రయ్య ,గంధం మణి, కిషోర్ , శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి: రైతు మొర

విశాలాంధ్ర- ఓజిలి: మండలంలోని మానమాల గ్రామానికి చెందిన మన్నూరు ప్రసాద్ అనే రైతు నాకు న్యాయం చేయాలని మొరపెట్టుకుంటున్నారు. ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం అదే గ్రామానికి చెందిన ఒక భూస్వామి దగ్గర 5 ఎకరముల ఆరు సెంట్లు భూమిని అగ్రిమెంట్ ద్వారా 2011 సంవత్సరం కొనుగోలు చేసి వ్యవసాయానికి పనికిరాని సౌదు భూముని సారవంతమైన మట్టిని తోలించి వ్యవసాయానికి అనుకూలంగా చేసుకుని వరి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానని మన్నూరు ప్రసాద్ తెలియజేశారు. ఆర్ ఓ ఆర్ కింద కూడా ఓజిలిలో పట్టాదారు పాసుపుస్తకం చేయించుకుని క్రాప్ లోను కింద బ్యాంకు రుణం కూడా తీసుకున్నానన్నాడు. ఇప్పుడు భూమిని వదిలేయాలంటూ నాకు భూమి అమ్మిన భూస్వామి వస్తున్నారని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు న్యాయం చేయవలసిందిగా ప్రసాద్ మొర పెట్టుకుంటున్నాడు.

ఈ-పంట నమోదు జాబిత సామాజిక తనిఖీ కొరకు ప్రదర్శన

విశాలాంధ్ర : ఎర్రవారిపాలెం : ఎర్వారిపాలెం మండలంలో ఈరోజు ఖరీఫ్ 2022 సీజన్ లొ పంట నమోదు చేసుకున్న రైతుల యొక్క జాబితను సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) కొరకు మండలంలోని 11 రైతు భరోసా కేంద్రంలో ప్రదర్శించబడినది. రైతులు వారు వేసిన పంట వివరాలు సరిగ ఉన్నాయ లేదా, లేకుంటే ఏవైన తప్పులు ఉంటే సదరు రైతు భరోసా కేంద్రంలో సిబ్బందిని (వి ఏ ఏ / విహెచ్ఏ / ఎం పి ఈ ఓ / ఏ ఈ ఓ) కలిసి నవంబర్ 4వ తేదిలోగా తెలియజేసి తప్పులు సరి చేసుకోవాలని జి ఖాదర్ బాషా వ్యవసాయ అధికారి రైతులకు తెలియజెయడమైనది.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

హోటళ్లలో నాణ్యత పాటించే విధంగా చర్యలుతీసుకోండి

- అదనపు కళాశాల గదుల భూమి పూజలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: ప్రతి ఒక్కరూ విద్యావంతులు అయితేనే దేశ అభివృద్ధి సాధ్యం కాగలదని తిరుపతి జిల్లా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు .సోమవారం స్థానిక గురుకుల బాలి కల కళాశాల ప్రాంగణంలో మూడు అదనపు పాఠశాల గదుల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమ సుశీల్కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పేద వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని ఉద్దేశంతో గురుకులం పాఠశాలను ప్రభుత్వం బలోపేతం చేస్తున్నట్టు గుర్తు చేశారు.అనంతరం పిల్లలతో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మధ్యాహ్నం భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం రెడ్డి,ఎంపీటీసీ షీలా,బెల్ట్ రమేష్, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,సర్పంచులు గోవిందస్వామి, కమల్, జయ,వైఎస్ఆర్సిపి నేతలు గోవిందస్వామి, రమణ, శ్రీరాములు రెడ్డి,సురేష్ కుమార్,పెద్దిరెడ్డి వంశి రెడ్డి,గురుకుల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రసూన వలు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్ సీఆర్ సీ డిప్యూటీ చైర్మన్ కోటేశ్వరబాబు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలోని హెూటళ్లలో నాణ్యత పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఏపీ విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంటు డిప్యూటీ చైర్మన్ వై.కోటేశ్వరబాబు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన సోమ వారం శ్రీకాళహస్తి ఆర్డీవో రామారావును మర్యాద పూర్వకంగా కలిశారు. శ్రీకాళహస్తీశ్వ రస్వామి శేషవస్త్రంతో సన్మానించి ప్రసాదాలు అందజేశారు. అనం తరం శ్రీకాళహస్తిలోని హెూ టళ్లు, సూపర్ మార్కెట్లు, పెట్రోలు బంకులతో పాటు మరికొన్ని చోట్ల జరుగుతున్న అక్రమాలపై చర్చిం చారు. ఈ మోసాలను అరికట్టడానికి అధికారులచే ఆకస్మిక తని ఖీలు నిర్వహించే విధంగా ఆదే శాలు ఇవ్వాలని కోరారు. ఇందుకు స్పందించిన ఆర్డీవో రామారావు వెంటనే శ్రీకాళహస్తి తహసీ ల్దారు జరీనాబేగంతో మాట్లాడారు. కోటేశ్వరబాబు విజ్ఞప్తి మేరకు ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఇందుకు తహసీల్దారు జరీనాబేగం కూడా అంగీకరించారు. పురపాలక సంఘం కమిషనరు బాలాజీనాయక్, ఫుడ్ ఇన్స్ పెక్టరుతో కలసి తనిఖీలు నిర్వహిస్తామని తెలిపారు. ఇందుకు కోటేశ్వరబాబు హర్షం వ్యక్తం చేశారు.

పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చిరస్మరణీయం

విశాలాంధ్ర - గూడూరు : మాజీ ప్రధాని ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గూడూరు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం వృద్ధులు, దివ్యాంగులకు అల్పాహార పొట్లాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి పరిమల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పేదరిక నిర్మూలనకోసం ఇందిరాగాంధీ ఎంతో కృషి చేశారన్నారు. దేశానికి తొలి మహిళా ప్రధానికి సేవ చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మాదాల రమాదేవి, వెంకటరమణ,పవన్ కుమార్, రాధా క్రిష్ణయ్య,సోలోమోన్ రాజు, మొహిద్దీన్, మహబూబ్ బాషా, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



విశాలాంధ్ర - గూడూరు : పట్టణంలోని పురపాలక కార్యాలయం ఎదురుగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. సీపీఐ నాయకులు, సంఘాల ప్రతినిధులు కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర నాయకులు ప్రభాకర్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం రాకముందు యూనియన్ ఏర్పడిందన్నారు. ఆనాటి నుండి నేటివరకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే ఉన్నామన్నారు. ప్రభుత్వాలు కార్మికుల బాగోగులు పట్టించు కోవడంలేదని విమర్శించారు. ఇకనైనా ప్రభుత్వాలు స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి శశి కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక ఛట్టాలను హరించేందుకు యత్నిస్తోందన్నారు. కార్మికుల శ్రేయస్సుకు రాజీలేని పోరాటం సాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు శశికుమార్, కాలేషా, చంద్రయ్య, రమేష్, రాఘవులు, యాకోబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యంపై నిరసన

విశాలాంధ్ర - గూడూరు : సైదాపురం మండలంలోని తూర్పుపూండ్ల గ్రామానికి చెందిన మచ్చల గురునాథం కుమారుడు యశ్వంత్ గూడూరు పట్టణంలోని సొసైటీ ప్రాంతంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. ఆ పాఠశాలకు చెందిన వసతి గృహంలో ఉంటున్నాడు. ఈ నెల 15వ తేదీనుండి విద్యార్థి యశ్వంత్ కనిపించడంలేదు. ఆ రోజు ఆది వారం కావ డంతో బంధువుల ఇంటికి వెళ్ళి ఉంటాడేమోనని అందరూ భావించారు. తిరిగి సోమ వారం పాఠశాలకు రాకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. రోజులు గడుస్తున్నా విద్యార్థి ఆచూకీ తెలియరాలేదు. దీంతో సోమవారం విద్యార్థి కుటుం బ సభ్యులు, బంధువులు పాఠశాల వద్దకు చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. పాఠశాల యాజ మాన్యాన్ని ప్రశ్నించారు. అనంతరం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ పాఠశాలలో ఉండాల్సిన విద్యార్థి కనిపించడంలేదని, అదేమని ప్రశ్నించిన యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఇదే విషయమై పాఠశాల కరస్పాండెంట్ దశరథరామిరెడ్డి మాట్లాడుతూ పాఠశా లలో చదివే విద్యార్థి యశ్వంత్ ను ఉపాధ్యాయులు కానీ, ఇతరులు కానీ ఏమీ అనలేదని తెలి పారు. ఇంటికి వెళ్ళాడని తాము భావించామని తెలిపారు.

9వ బెటాలియన్లో పటేల్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- వెంకటగిరి : 9లో బెటాలియన్ లో ఏక్తా దివస్ సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బెటాలియన్ సిబ్బంది 100 మందికి పైగా 2 కిలోమీటర్స్ రన్నింగ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని కమాండెంట్ శ్రీ పి ప్రకాష్ గారు జెండా ఊపి 2 రన్నింగ్ ప్రారంబింపజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ అరుణ్ బోస్ గారు ఇతర సిబ్బంది అందరూ పాల్గొన్నారు. ఈ రన్నింగ్ అనంతరం పెరేడ్ గ్రౌండ్ నందు శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకి పూలమాలవేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. ఈ రన్నింగ్ లో మొదటి రెండవ మూడవ బహుమతులు వచ్చిన వారికి బహుమతులు కమాండెంట్ గారి చేతులమీదుగా ప్రధానం చేశారు.

శ్రీ విద్యా డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ ఐక్యత దినోత్సవం

విశాలాంధ్ర- పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ ప్రాంతంలో భారతదేశపు మొదటి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అక్టోబర్-31 సందర్భంగా శ్రీ విద్య డిగ్రీ కళాశాలలో ఆధ్యర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ జి. ఉమామహేశ్వర్ మాట్లాడుతూ భారతదేశ ఉక్కుమనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర సమరయోధుడు,స్వరాజ్య ఏకీకరణ చేసిన వ్యక్తి దేశానికి స్వాతంత్రం వచ్చిన 15 నెలల్లోనే 562 సంస్థానాలను భారత యూనియన్ లో విలీనం చేయడంలో పటేల్ పాత్ర చిరస్మరణీయం అని తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు సమైక్యత ప్రతిజ్ఞ చేసి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ విద్యా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. మాణిక్యం, ఎం బీ ఏ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రవి వర్మ , కోఆర్డినేటర్ శశి కుమార్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ఉక్కుమనిషికి ఘన నివాళులు

విశాలాంధ్ర - ఏర్పేడు: మండలం యం డి పుత్తూరు గ్రామంలో సర్పంచ్మోహనప్రియఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్ధార్ వల్లభాయి పటేల్ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలతో అలం కరణ గావించి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం పరిసరాల పరిశుభ్రతపై గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన గ్రామ పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని తెలియ చేస్తూ గ్రామస్తుల చేత గ్రామ పరిశుభ్రతకు సంపూర్ణ సహకారం అందిస్తామని తమవంతుగాగ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకొంటామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శిమాధవిసచివాలయసిబ్బంది వాలంటీర్లు అంగన్వాడి కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీల నిషేధం అమలు

విశాలాంధ్ర - చిత్తూరు: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) మార్గదర్శకాల మేరకు నేటి నుంచి (నవంబరు 1వ తేదీ) ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, బ్యానర్లను పూర్తిగా నిషేధిస్తున్నట్లు నగర కమిషనర్ డా. జె అరుణ చెప్పారు. సోమవారం నగరపాలక కార్యాలయంలో కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికే విడుదల చేసిన ఉత్తర్వుల మేరకు.. నవంబరు 1వ తేదీ నుంచి నగరంలో ఎక్కడ ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఉపయోగించరాదన్నారు. ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీ లకు ఎలాంటి అనుమతులు మంజూరు చేయడం జరగదని, తయారీని నిషేధిస్తున్నట్లు చెప్పారు. నిబంధనలను మీరీ నడుచుకుంటే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఇదే సమయంలో ఫ్లెక్సీ, బ్యానర్ తయారీ షాపులను మూసివేయాలి అని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, ప్లాస్టిక్ బ్యానర్లు, ఫ్లెక్సీలు తయారు చేయరాదని మాత్రమే తెలిపినట్లు స్పష్టంగా చెప్పామన్నారు. ఇదే విషయాన్ని ఇప్పటికే ఫ్లెక్సీ, బ్యానర్ల తయారీదారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ నిషేధం అమలు చేయడానికి దుకాణదారులు, వ్యాపారస్తులు, నగర ప్రజలు తమ పూర్తి సహకారాన్ని అందించాలని కోరారు. ప్లాస్టిక్ అక్రమ వాడకాలపై నగరపాలక అధికారులు తనిఖీలు ముమ్మరం చేస్తారని వివరించారు.

రహదారి భద్రతపై విద్యార్థినులకు అవగాహన

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు రహదారి భద్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను శ్రీకాళహస్తి ఆర్టీవో దామోదర్ నాయుడు ఏర్పాటు చేశారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో రహదారి భద్రతపై విద్యార్థినులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో విద్యార్థినులను ఉద్దేశించి శ్రీకాళహస్తి మోటారు వాహనాల తనిఖీ అధికారి దామోదర నాయుడు మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి విద్యార్థినులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సుధాకర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు సురేష్, హ్యూమన్ రైట్స్ కుసుమకుమారి, జనార్ధన్ రెడ్డి, పైడి అంకయ్య, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ప్రముఖ శైవ క్షేత్రాలలో ప్రసిద్ధిగాంచిన శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుడు కొలువు తీరివున్న శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రమునకు రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఘనంగా స్వాగతం పలికారు. దక్షిణ గాలిగోపురం వద్ద వారికి ఆలయ పండితులచే వేదమంత్రాలతో, పుష్ప మాలలు అలంకరించి స్వాగతంపలికారు. తదనంతరం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు వారికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, దర్శనానంతరం ఆలయంలోని దక్షిణామూర్తి స్వామి వారి సన్నిధానం వద్ద వారికి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి అమ్మ వార్ల చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. స్థానిక శాసనసభ్యులు కుమార్తె పవిత్రా రెడ్డి వారిని కండువాతో సత్కరించి, లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి మల్లిఖార్జున ప్రసాద్, సుదర్శన్, పాలకమండలిసభ్యులు మహీధర్ రెడ్డి, పసల సుమతి, నందా మెడికల్స్ నరసింహులు, పాలమంగళం రవి, బాల గౌడ్, సుధీర్, సునీల్, తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలో ఛైర్మన్ ప్రత్యేక పూజలు - భక్తులకు వనభోజనం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి భరద్వాజతీర్థంలో అవధూత శ్రీవేణుగోపాల స్వామి ఆరాధన మహోత్సవంలో శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఆరాధన మహోత్సవ కమిటీ సభ్యులు గరికపాటి చంద్రశేఖర్, గరికిపాటి రమేష్ బాబులు దేవస్థానం చైర్మనకు స్వాగతం పలికి అవధూత వేణుగోపాలస్వామి సమాధి దర్శనం చేయించారు. అనంతరం ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆరాధన ఉత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన వనభోజన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు పంపిణీ చేశారు. చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ విశిష్టమైన కార్తీకమాసం మొదటి సోమవారం వేణుగోపాలస్వామి ఆరాధన ఉత్సవంలో భాగంగా వనభోజన కార్యక్రమం పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం హర్షణీయమన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని ప్రధానంగా కార్తీక మాసంలో వనభోజనం చేయడం ఎంతో శ్రేష్టకరమని పురాణాలు చెబుతున్న దృష్ట్యా ఎవరికి వారు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కార్తీక మాసం అంతా విరివిరిగా వనభోజనాలు ఏర్పాటు చేసి భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేయాలని పిలుపుని చ్చారు. కార్తీక మాసంలో భక్తులందరికీ పరమేశ్వరుని అనుగ్రహం లభించి సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. పెద్ద ఎత్తున వనభోజన కార్యక్రమాలు ఏర్పాటు ఏర్పాటుచేసిన గరికిపాటి కుటుంబం సంపూర్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. అంజూరు తారక శ్రీనివాసులు స్థానిక భక్తులతో కలిసి వనభోజనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గరికపాటి సుధాకర్ బాబు, గరికిపాటి రమేష్ బాబు, గరికిపాటి చంద్రశేఖర్ బాబు, సెన్నేరు కుప్పం శేఖర్, అంజూరు వెంటేష్ బాబు, రామకృష్ణ, రాధా, మద్దు వాసు యాదవ్, సురేష్, గాలి గిరినాయుడు, బుగ్గ ప్రసాద్, జంబు గోళం లోకేష్, బాలాజీ, కార్తీక్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్ధంతిని పురస్కరించుకొని శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు "రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి "డాక్టర్. ఎస్. బత్తెయ్య నాయుడు ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి, వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా బత్తెయ్యనాయుడు మాట్లాడుతూ ఇందిరా గాంధీ ప్రధానమంత్రి అయిన తర్వాత పేద, బడుగు ,బల హీన వర్గాలకు, భూసంస్కరణలలు, బ్యాంకుల జాతీయం, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాలు, తదితర అంశాలతో ముందుకు వెళ్లి "భారతదేశంలోని గొప్ప ప్రధానిగా" పేరు ప్రఖ్యాతలు "ఐరన్ లేడీగా" పేరుగాంచారని తెలియజేశారు. మోడీ భారత దేశంలో మత శక్తులను రెచ్చగొడుతున్నారని, ప్రతిపక్షాల మీద ఇన్కమ్ టాక్స్, ఈడి, సిబిఐ, తదితర సంస్థలతో దాడి చేస్తున్నారని, మోడీ మాత్రం లక్షల కోట్లను కార్పొరేట్ సంస్థలకు, బడా వ్యాపార వ్యక్తులకు సబ్సిడీ రూపంలో దారా దత్తం చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ గారు జోడోయాత్రకు విశేషాదరణ లభిస్తున్నదని, అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారని, రాబోయే కాలంలో రాహుల్ గాంధీ గారిని ప్రజలు ప్రధానమంత్రి చేస్తే పరిపాలన పేద, బడుగు, బలహీన వర్గాలకు మతత్వం లేని సమాజాన్ని కాపాడుతారని, కాబట్టి రాబోయే 2024లో రాబోయే ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలని ప్రజలను కోరుతున్నామని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎస్.బత్తెయ్య నాయుడు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్కే జానీ భాష, బి. విజయ శేఖర్, ఎం.వెంకట ముని, ఇర్ల. గోపి, శెట్టిపల్లి. శివయ్య, ఎస్.నాగూర్ అయ్యా, సురేష్, వెంకట ముని రెడ్డి, వానమ్మ, బానమ్మ, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటీశుని సేవలో మాజీ ఎమ్మెల్యే చదలవాడ కృష్ణమూర్తి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రముఖ శైవ క్షేత్రాలలో ప్రసిద్దిగాంచిన శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత వాయులింగేశ్వరుడు కొలువు తీరివున్న శ్రీకాళహస్తి పుణ్య క్షేత్రమునకు మాజీ శాసనసభ్యులు మాజీ టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు చదలవాడ కృష్ణమూర్తి కుటుంబ సమేతంగా దర్శనానికి విచ్చేశారు. వారికి శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఘనంగా స్వాగతం పలికారు. దక్షిణ గాలిగోపురం వద్ద వారికి ఆలయ పండితులచే వేదమంత్రాలతో, పుష్ప మాలలు అలంకరించి స్వాగతం పలికారు. తదనంతరం చైర్మన్ అంజూరు శ్రీనివాసులు వారికి స్వామి అమ్మవార్ల ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి, దర్శనానంతరం ఆలయంలోని దక్షిణామూర్తి స్వామి వారి సన్నిధానం వద్ద వారికి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి, స్వామి-అమ్మ వార్ల చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి మల్లిఖార్జున ప్రసాద్, పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పులిచెర్లలో మల్టీపర్పస్ గోడౌన్ నిర్మాణం

విశాలాంధ్ర -పులిచెర్ల -కల్లూరు: ప్రాథమిక సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో పులిచెర్లలో మల్టీపర్పస్ గోడౌన్ ను నిర్మిస్తున్నట్లు జిల్లా సహకార ప్రింటింగ్ ప్రెస్ చైర్మన్ మురళీమోహన్ రెడ్డి తెలిపారు. మల్టీపర్పస్ గోడౌన్ నిర్మాణానికి రెవెన్యూ అధికారులు సోమవారం స్థలాన్ని కేటాయించారు. గోడౌన్ నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోడౌన్ నిర్మాణంతో రైతులు తమ ఉత్పత్తులను నిల్వ ఉంచుకొని గిట్టుబాటు ధర లభించినప్పుడు అమ్ముకోవడానికి ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ సుబ్రహ్మణ్యం ఆర్ఐ దొరస్వామి సర్వేయర్ మార్కండేయులు, వీఆర్వో సిద్దయ్య, వైసిపి నాయకులు రాయల్ మోహన్, రామ్ కుమార్ రెడ్డి, గురు స్వామి, నిరంజన్ రెడ్డి, మునస్వామి, రమేష్, సైదు, తదితరులు పాల్గొన్నారు.

ఎదిగే బిడ్డకు ప్రాణదాతలు అవుదాం

- దృశ్యకళలు రాష్ట్ర అకాడమీ సభ్యులు అంజిబాబు

విశాలాంధ్ర-చౌడేపల్లె : ఎదిగే బిడ్డకు ప్రాణదాతలమవుదామని దృశ్యకళలు రాష్ట్ర అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు అన్నారు.మండలానికి చెంది గడ్డంవారి పల్లి పంచాయతీ భత్తలాపురానికి చెందిన గురు శేఖర్ కుమారుడు వెంకట రాజేష్ చౌడేపల్లి ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్నాడు.అతనికి ఎముకలకు సంబంధించిన వ్యాధి రావడంతో తమిళనాడు రాష్ట్రం చెన్నై నందు చికిత్స చేయించుకుంటున్నాడు.మెరుగైన వైద్యం అందించాలంటే రూ.25 లక్షలు అవుతుందని వైద్యులు నిర్ధారించారు.నిరుపేదలైన తమకు అంతటి స్థోమత లేదని తల్లిదండ్రులు బోరున విలపిస్తూ వారి కష్టాన్ని స్థానికులతో పంచుకున్నారు దీంతో విద్యార్థి ఆరోగ్యం కుదుటపడాలని దాతలు ముందుకు వచ్చారు.ఈ క్రమంలో బత్తలాపురానికి చెందిన వెంకటేష్ స్థానికంగా విజయవాణిలో దినసరి కూలీగా ఉంటూ విజయవాడకు వెళ్లి అక్కడ స్థిరపడి ఉద్యోగం చేసుకుంటూ ఉన్న ఆయన మదిలో వెంకట రాజేష్ కు తనవంతు సాయం చేయాలని అనుకున్నాడు.దీంతో స్థానిక అంబేద్కర్ భవనం నందు తన తల్లిదండ్రులు హనుమప్ప,చిన్నక్కల సమక్షంలో వెంకటేష్ ఆయన సతీమణి లక్ష్మి మరియు కుటుంబ సభ్యులు బాధిత వెంకట రాజేష్ తండ్రి గురు శేఖర్ కు రూ.1.10లక్షల రూపాయలు అందించారు.విజయవాడలో ఓ చిరు ఉద్యోగిగా ఉంటూ ఇంతటి ఆర్థిక సాయం చేసినవెంకటేష్ ఆయన కుటుంబాన్ని స్థానికులు అభినందించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షుడు బ్యాంకు రెడ్డప్ప,గడ్డంవారి పల్లి సర్పంచ్ భాగ్యలత హరిబాబు,ఎంపీటీసీ సభ్యుడు శ్రీరాములు,బత్తలాపురం హరిబాబు మాల మహానాడు శివకుమార్ దళిత నాయకులు వై.శేఖర్ ఆసుపత్రి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

పెద్దపంజాణి విశాలాంధ్ర: పెద్దపంజాణి మండల పరిధిలోని కోగిలేరు గ్రామంలో యానాది కాలనీ నందు దళిత నాయకుడు సామాజిక సేవా కార్యకర్త కే చిన్న, కోగిలేరు సచివాలయం సెరికల్చర్ అసిస్టెంట్ నరేష్ యానాదులకు అన్నదానం నిర్వహించారు. అనంతరం స్థానిక సర్పంచ్ రమేష్ దాతలను అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఇక్కడ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషకరమని అలాగే యానాదులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బడి ఈడు పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మహిళలు స్వయం సయాహక సంఘాలుగా ఏర్పడి బ్యాంకు రుణాలు తీసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివశంకర్ రెడ్డి, జలకంటేశ్వరాలయ ధర్మకర్త వెంకట్ రెడ్డి, సుబ్రహ్మణ్యం,వాలంటీర్స్ విజయ్ కుమార్,లోకేష్, గ్రామస్తులు కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పొద్దుపోతే బస్సులు కరువాయే ?

- ఆందోళనలో ప్రయాణికులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: సమయం ఐదు గంటలు దాటితే బస్సులు కరువు అవుతున్నాయి ఈ సంఘటన తిరుపతి జిల్లాలోని సూళ్లూరుపేట ఆర్టీసీ డిపోలో సోమవారం చోటు చేసుకు న్నారు, సులూరుపేట డిపో నుండి తిరుపతికి బస్సులు నడుస్తున్నాయి, అయితే సాయంత్రం సమయం ఐదు గంటలు దాటితే బస్సులు ఉండవు, తిరుపతి పట్టణానికి వెళ్లే ప్రయాణికులు పసిపిల్లలు అనేక పర్యాయాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, కొంతమంది స్తోమత కలిగిన వ్యక్తులు నాయుడుపేటకు వెళ్లి తిరుపతికి చేరుకుంటారు , సూళ్లూరుపేట డిపో నుండి బుచ్చినాయుడు కండ్రిగ మీదుగా శ్రీకాళహస్తి వెళ్లే ప్రయాణికులు ఆందోళనలో ఉన్నారు మూడు బస్సుల ప్రయాణికులు, ఒక్క బస్సు లో ప్రయాణించాలంటే దుస్థితి ఏమిటో గమనించగలరు," ఆర్టీసీ " కి అంటే అర్థం (ఆర్ , రాదు, టీ, తెలియదు, సి,చెప్పలేము,) నిర్వచనం నాడు పెద్దలు ఎవరు కనిపెట్టారో ఏమో కానీ నేడు అది కొనసాగుతున్నది. రాత్రి 8 గంటల బస్సు వరకు దూరం ప్రయాణికులు వేచి ఉండాల్సిన దుస్థితి, చిన్నపిల్లల తల్లి లు గర్భవతులు, బాలింతలు, వృద్ధులు తమ బంధువులకి ఫోన్ ద్వారా ఆందోళన చెప్పుకుంటున్నారు, ఆర్టీసీ వారు మాత్రం నిమ్మకి నీరు ఎత్తినట్లు వ్యవహరి స్తున్నారు, మా బాధలు ఎవరికి చెప్పుకోవాలంటూ ఆందోళన ప్రయాణి కులుఉన్నారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర-పాలసముద్రం : మండలంలో సోమవారం నాడు తాసిల్దార్ బాబు ఎంపీడీవో విద్యావతి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మనకు స్వతంత్రం తేవడంలో మరియు దేశ ఐక్యత సాధించడంలో కీలక పాత్ర పోషించారని అదేవిధంగా మనకు స్వాతంత్రం వచ్చిన తరువాత మొట్టమొదటి హెూం మంత్రిగా అదేవిధంగా ఉప ప్రధానిగా పదవులను అలంకరించారని అన్నారు స్వాతంత్ర సమయంలో అనేక రాచరిక రాష్ట్రాలను ఇండియన్ యూనిలో జతకట్టేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అదేవిధంగా ఆయనకు సామాజిక నాయకుడిగా మంచి పేరు ఉందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ సిబ్బంది పంచాయతీరాజ్ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

ఇండోనేషియా సదస్సుకు ఆచార్య పేటశ్రీకి ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ వెంకటేశ్వర విద్యాలయం విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖ విశ్రాంత అధ్యాపకులు, సలహాదారులు, తెలుగు అకాడమీ వ్యవస్థాపక డైరెక్టర్ ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి (పేటశ్రీ)కి ఇండోనేషియా సదస్సులో పాల్గొనేందుకు ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానం మేరకు ఆయన ఈ నెల 5 నుంచి 9 వరకు ఇండోనేషియాలోని బాలి నగరంలో లేటెస్ట్ ట్రెండ్ ఇన్ టెక్నాలజీ, అగ్రికల్చర్ సైన్స్, హ్యూమానిటీస్ అండ్ మేనేజ్మెంట్ అనే అంశంపై జరుగునున్న 8వ అంతర్జాతీయ సదస్సులో పాల్గొననున్నారు. ఈ సరస్సులో ఆయన 'లేటెస్ట్ ట్రెండ్స్ ఇన్ ఫోక్ - లోర్' అనే అంశంపై పరిశోధనా పత్రాన్ని సమర్పించనున్నారు. ఆచార్య పేటశ్రీ గతంలో కూడా చైనా, శ్రీలంక, థాయిలాండ్, ఆస్ట్రేలియా తదితర దేశాలలో జరిగిన అంతర్జాతీయ సదస్సులలో కూడా పాల్గొని పరిశోధనా పత్రాలను సమర్పించారు.

తలకోన సిద్దేశ్వర స్వామికి వైభవంగా కార్తీక మహెూత్సవం



విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం : ఎర్రవారిపాలెం మండలం నెరబైలు పంచాయతీలో వెలిసి ప్రముఖ ప్రసిద్ధిగాంచిన తలకోన సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో సిద్దేశ్వర స్వామికి కార్తీక పౌర్ణమి తొలి సోమవారం భక్తిశ్రద్ధలతో ఆలయ చైర్మన్, ప్రధాన అర్చకులు సిద్దేశ్వర స్వామికి అభిషేకం నిత్య పూజ కుంకుమార్చనతో అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం భక్తులు భక్తిశ్రద్ధలతో ఉపవాసాలతో సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో భారీగా కార్తీక సోమవారం దీపోత్సవంచేశారు. ఈ కార్యక్రమంలోఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

బొజ్జల సుధీర్ రెడ్డి దళిత ద్రోహి ఎలా అవుతాడు..?

-టీడీపీ నేత నెమళ్లూరు బుజ్జి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దళిత ద్రోహి ఎలా అవుతారో వైసీపీ నేతలు నిరూపించాలని ఆ పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి (సుబ్రహ్మణ్యం) సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. సుధీర్ రెడ్డి మైనర్ బాలిక చిర్రి చంద్రిత, వారి తల్లిదండ్రుల తరపున న్యాయం కోసం నిలబడటం తప్పా అని ప్రశ్నించారు. చిర్రి చంద్రిత అనే 17ఏళ్ల బాలికను రామాపురం గ్రామానికి చెందిన గద్దె చంద్రశేఖర్ ప్రేమ పేరుతో తీసుకుని వెళ్ళిపోతే వాళ్ల తల్లి తండ్రులైన చిర్రి లలిత, చిర్రి ఠాగూర్ గతంలో పోలీస్ స్టేషన్ లో చంద్రశేఖర్ ను పట్టకొని తమ బిడ్డను అప్పగించమని పిర్యాదు చేశారన్నారు. గత నెల 20 తేదీన కేవీబీపురం మండలం కోవనూరు సమీపంలో తెలుగు గంగ కాలువలో గుర్తు తెలియని బాలిక శవం గుర్తించడం జరిగిందన్నారు. చిర్రి ఠాగూర్ దంపతులు తమ బిడ్డను చంద్రశేఖర్ చంపి తెలుగు గంగ కాలువలో పడేసివుంటాడని అనుమానంతో న్యాయం కోసంసుధీర్ రెడ్డిని సంప్రదించారని ఆయన తెలిపారు. సుధీర్ రెడ్డి మైనర్ బాలిక తల్లిదండ్రులకు న్యాయం కోసం పోరాడారు తప్పా దళితులకు వ్యతిరేకంగా కాదన్నారు. ఆదివారం చంద్రశేఖర్, చంద్రిత తాము బతికే వున్నామని సెల్ఫీ వీడియో రిలీజ్ చేశారన్నారు. వారు బతికే వుండటం తమకు సంతోషమన్నారు. అయితే చంద్రశేఖర్ ఆ వీడియో లో తెలుగుదేశం పార్టీ వారిని,సుధీర్ రెడ్డిని అమర్యాదగా మాట్లాడడం అతని స్థాయికి తగింది కాదన్నారు. సుధీర్ రెడ్డి న్యాయం వైపు నిలబడ్డారే తప్ప దళితులకు వ్యతిరేకంగా కాదన్నారు. ఈ విషయం వైసీపీ వారు తెలుసు కోవాలని నెమళ్లూరు బుజ్జి హితవు పలికారు. మైనర్ బాలికను తీసుకుని వెళ్ళి పెళ్ళి చేసుకోవడం న్యాయమేనా అని ఆయన ప్రశ్నించారు. చంద్రశేఖర్ కు ఇదివరకే పెళ్ళయి... ఒక బాబు కూడా ఉన్నారన్నారు. చంద్రశేఖర్ పోలీస్ వ్యవస్థను తప్పుదోవ పట్టించిన మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఇన్ని తప్పులు చేసిన చంద్ర శేఖర్కు మద్దతుగా వైసీపీ వారు నిలబడి సుధీర్ రెడ్డిని దళిత ద్రోహి అనడం హాస్యాస్ప దంగా వుందన్నారు. రాజకీయాలను రాజకీయంగానే ఎదుర్కొవాలే కానీ ఇలా కాదన్నారు. బొజ్జల గోపాలకృష్ణారెడ్డి కుటుంబం ఎలాంటిదో శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు. ఇలాంటి కుట్రలు ఎన్ని చేసినా మా సుధీర్ రెడ్డిని, అతని మనోధైర్యాన్ని దెబ్బ తియ్యలేరన్నారు. వైసీపీ వారు ఇప్పటికైనా ఇలాంటివి మానకపోతే శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు తగిన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారన్నారు.

దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - తిరుపతి ఎస్వీయూ: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ సోషల్ సైన్సెస్, సైన్సెస్ విభాగాలలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన అకడమిక్ కన్సల్టెంట్స్, సిస్టం ఆపరేటర్ గా విధులు నిర్వహించేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య డి.ఎం మమత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిక్రూట్మెంట్ కొరకు ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు పోస్టు ద్వారా లేదా డైరెక్ట్ గా ఈ నెల 10వ తేదీ లోపల దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మరిన్నీ వివరాల కొరకు వర్శిటీ వెబ్సైట్ ను సంప్రదించాలని కోరారు.

మహిళా కళాశాలలో ఐక్యతా దినోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : గూడూరులోని దువ్వూరు రమణమ్మ మహిళా కళాశాలలో సోమవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ పాటుపడ్డారని తెలిపారు. భారతీయులందరూ ఒక్కటే అని చాటిచెప్పిన వ్యక్తి అని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ లక్ష్మీపతి, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆధ్వర్యంలో వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - గూడూరు : ఏబీవీపీ గూడూరు శాఖ ఆధ్వర్యంలో సోమవారం గూడూరు స్వర్ణాంధ్ర భారతి జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ డివిజన్ కార్యదర్శి చిన్న మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, రాజ్యాలన్నీ ఐక్యం చేసి దేశాన్ని ఒక తాటిపై నడిపించిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ ని ఒక ఉక్కు మనిషి లాగా దేశాన్ని కాపాడిన వ్యక్తి అన్నారు. భారత తొలి హెూం శాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి శంకర్, నగర సహాయ కార్యదర్శి ఈశ్వర్, నవీన్, ప్రదీప్, కిరణ్, మహేష్, రాజు, ఆర్య, బాలాజీ, రోషన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన అవసరం : తహశీల్దార్ హనుమంతు

పెద్దపంజాణి, విశాలాంధ్ర :పౌరహక్కులపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తహశీల్దార్ హనుమంతు అన్నారు. సోమవారం సాయంత్రం కోగిలేరు సచివాలయంలో పౌరహక్కుల దినోత్సవంపై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం మేరకు పౌరహక్కులను వివరించి వాటికి భంగం కలిగితే పౌరులు సంబంధిత అధికారులకు పిర్యాదు చేయాలని సూచించారు. కులవివక్షత చూపరాదని అందరు సమా నులేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రమేష్ బాబు, పంచాయతీ కార్యదర్శి గణపతి, వీఆర్వో సుధాకర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు

సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ అందాలి

గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేదు: ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధి అర్హులందరికీ అందించాల్సిన బాధ్యత గ్రామ వాలంటీర్ల పై ఉన్నట్టు తిరుపతి జిల్లా సత్యవేదు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చెప్పారు.సోమవారం వానెల్లూరు,రాళ్లకుప్పం,వానెల్లూరు దళితవాడ తదితర ప్రాంతాల్లో ఎంపీడీవో విజయకుమారి ఆధ్వర్యంలో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిం చారు.ముఖ్య అతిథులుగా ఎంపీపీ ప్రతిమసుశీల్ కుమార్ రెడ్డి,జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం మాట్లాడుతూ ప్రతినెలా ఒకటవ తేదీ రాగానే తలుపు తట్టి సామాజిక భద్రత పింఛన్ల సొమ్ము పంపిణీ చేస్తున్న విషయాన్ని ప్రస్తావించారు.గతంలో ఎప్పుడూ లేనివిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నట్టు ఆయన చెప్పారు.పౌర సేవలను త్వరితగతిన అందించాలన్న ఉద్దేశంతో గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అలాగే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గతంలో జరిపిన పాదయాత్రలో రైతుల కష్టాలను తెలుసుకొని తదనగుణంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఇందులో భాగమే ప్రతి సచివాలయ పరిధిలో రైతు భరోసా కేంద్రాలు ఏర్పడిందన్నారు.తదనంతరం వానెల్లూరు దళితవాడలో నాడు నేడు పథకంలో భాగంగా 23 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన పాఠశాల ప్రహరికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం,స్థానిక ఎంపీపీ ప్రతిమ సుశీల్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో వానెలూరు సర్పంచ్ ఆశాలత ఎ బినైజర్,రమేష్,రవిరెడ్డి,మండల వ్యవసాయ సలహ సంఘం చైర్మన్ శ్యాంప్రసాద్ రెడ్డి,మ ండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు మస్తానమ్మ,ఎంపిటిసి సరవన,కుమార్,రాబర్ట్, వైఎస్ఆ ర్సిపి నేతలు పెద్దిరెడ్డి వంశిరెడ్డి , గోవిందస్వామి,సన్యాసయ్య, శ్రీధర్,నరేష్ రెడ్డి, అజిత్, తహసిల్దారు సుబ్రహ్మణ్యం,పం చాయతీ రాజ్ డిఈ మధుసూదన్, ఎంఈఓ రవి, హౌసింగ్ ఏఈ వెంకటసుబ్బయ్య,వైయస్సార్ క్రాంతి పదం ఏపీఎం స్వర్ణలత,ఐసిడిఎస్ అధికారిని దేవకుమారి,ఉపాధి ఏపీవో భాస్కర్అయ్యా, వ్యవసాయ ఏవో మురళి, పంచాయతీ సెక్రటరీలు రజిత,రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బాలసరస్వతి సేవలు అభినందనీయం: సిడిపివో

విశాలాంధ్ర - కార్వేటినగరం :కార్వేటినగరం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని శికాయ పట్టేడ గ్రామంలో బాలసరస్వతి గత 36 సంవత్సరాలు కార్యకర్తగా పనిచేసి జిల్లా స్థాయిలో ఉత్తమ అవార్డును పొందడం ఆమె చేసిన సేవలు వల్లే అవార్డు రావడం జరిగిందన్నారు. సోమవారం ఐసిడిఎస్ కార్యాలయంలో పదవి విరమణ సందర్భంగా బాల సరస్వతిని సిడిపివొ పద్మసునంద, పర్యవేక్షకులు ఇందిరా, శామిని శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఐసిడిఎస్ అధ్యక్షురాలు కాంచన మాల మాట్లాడుతూ విధి నిర్వహణ, గ్రామస్తుల మానానలను పొందడం చాల సంతోషమన్నారు.అనంతరం బాలసరస్వతి ఐసిడిఎస్ కార్యాలయనికి ఫ్యాన్ వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం అధ్యక్షురాలు మమత, వళ్లేమ్మ, నాలుగు మండలల అంగన్వాడీ కార్యకర్తలు, బాల సరస్వతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి వద్దకే వైద్యం

విశాలాంధ్ర - కార్వేటినగరం : ప్రతి ఇంటికి ఉచితంగా ప్రభుత్వం వైద్యం అందిస్తుందని మండల వైద్యాధికారి డాక్టర్ గోపినాథ్ అన్నారు. సోమవారం కార్వేటినగరం సచివాలయంలో డాక్టర్ వైయస్సార్ ఫ్యామిలీ పీజిషియన్ మెడికల్ శనివారం నిర్వహించరు.ఇందులో భాగంగా దయబ్టీస్ పేషింట్లు 18 మంది, బిపి ఉన్నవారు 22, జ్వరం, దగ్గు, జలుబు ఉన్నవారు 14 మందికి ఉండడం గుర్తించి వారికి రక్త పరిక్షలునిర్వహించి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనంజయ వర్మ,ఇవో మణి, ఈఓపిఆర్డి లక్మిపతి, పర్యవేక్షకులు అంబిరీష్ రాజు, ఎంఎల్హెచ్పి మోనికా, లతాశిరీష, ఆశవర్క్, తదితరులు పాల్గొన్నారు.

అజండా తీర్మానాలతో ముగిసిన మునిసిపల్ సమావేశం



విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట మునిసిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం సోమవారం స్థానిక స్త్రీ శక్తి భవన్ లో జరిగింది, ఈ సమావేశం లో మొత్తం 10 అంశాలను అజండా ద్వారా సమావేశం లో ప్రవేశ పెట్టి ఆమోదం తెలపడం జరిగింది, ఈ అజండా లో ప్రధానంగా అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులను చేపట్టడానికి వీలుగా 25 వార్డులకు ఒక్కొక్క వార్డుకు 5 లక్షల రూపాయలతో చేపట్టనున్న పనుల వివరాలను తెలిపి ఆమోదించారు, టెండర్లతో నిమిత్తం లేకుండా వార్డు సభ్యుల సారథ్యం లో ఈ పనులను చేపట్టనున్నారు, మునిసిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరిగింది.మన్నారుపోలూ రుకు ఊరట మన్నారుపోలూరు లోని సర్వే నెంబర్ 6 -1 లో 30 .07 సెంట్లు బండి బాట పోరంబోకు భూమిని గ్రామా నత్తం భూమిగా మార్పు చేయుటకు తాసీల్దార్ సిఫారస్ మేరకు కౌన్సిల్ ఆమోదం తెలపడం జరిగింది,మన్నారుపోలూరు లో ఇళ్ల స్థలాలు అమ్మాలన్న కొనాలన్నా రిజిస్ట్రేషన్ కు కాక ఇబ్బందులు పడుతున్న మన్నారుపోలూరు వాసులకు ఇది ఊరటనిస్తోంది, ఇక పై రిజిస్ట్రేషన్లు జరిగే విదంగా అధికారులు పావులు కదుపుతున్నారు. దోమలు సంగతి చుడండి సర్ పట్టణం లో ఫాగింగ్ చేయాలను లేదంటే దోమలతో ఇబ్బందులు తప్పడం లేదంటూ కౌన్సిలర్ నల్లబోయిన చిట్టిబాబు ఆవేదన వ్యక్తం చేశారు ఇందుకు కమిషనర్ నాగిశెట్టి నాగేంద్ర కుమార్ స్పందిస్తూ కొత్త ఫాగింగ్ యంత్రం వచ్చిందని వర్షం తగ్గగానే ఫాగింగ్ చేస్తామని తెలిపారు,ఆవుల సంగతి చుడండి సార్ పట్టణం లో రోజు రోజుకి పెరిగి పోతున్న ఆవుల ను అదుపు చేయలేక పోతున్నారని ప్రతి సమావేశం లో చెప్పడం తప్ప ఎక్క ఆవులు అక్కడే ఉంటున్నాయని వాటి వల్లప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్ కొండూరు జనార్ధన్ ఆవేదన వ్యక్త చేసారు, ఆవుల యజమానులకు నోటీసులు ఇచ్చి అదుపు చేస్తామని కమిషనర్హామీ ఇచ్చారు.

జూనియర్ సహాయకులు మృతికి సంతాపం

విశాలాంధ్ర - దొరవారి సత్రం : సూళ్లూరుపేట రెవెన్యూ డివిజనల్ కార్యాలయములో జూనియర్ సహాయకులు గా విధులు నిర్వర్తిస్తున్న జి.సుపర్ణ (32)అకాల మరణం పట్ల చింతిస్తు వారి ఆత్మకు శాంతి కలగాలని తహశీల్దార్ గోపినాథ్ రెడ్డి సంతాపం తెలియ జేశారు. దొరవారి సత్రం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జిల్లా రెవిన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దొరవారిసత్రం తహసీల్దార్ పెళ్లూరు గోపినాథ్ వారి సిబ్బంది తో కలిసి సంతాపం తెలియజేశారు.

సర్ధార్ వల్లభాయి పటేల్ జయంతి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య ఆధ్వర్యంలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నిర్వహించారు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఆయన మాట్లాడుతూ మొదటి భారత ఉప ప్రధాన మంత్రిగా,భార తదేశపు ఉక్కు మనిషిగా పేరుగాంచిన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రముఖ స్వాతంత్ర్య యోధుడిగానే కాకుండా స్వాతంత్ర్యానంతరం సంస్థానాలు భారతదేశములో విలీనం కావడానికి గట్టి కృషిచేసి సఫలుడై ప్రముఖుడిగా పేరుపొందారు,హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాలు భారతదేశములో విలీనం చేసిన ఘనత పటేల్ కు దక్కుతుందన్నారు, పటేల్ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ర్యాలీ చేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో ఘనంగా జాతీయ ఐక్యతా దినోత్సవం

విశాలాంధ్ర -ఏర్పేడు: భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 147వ జయంతిని పురస్కరించుకుని టాస్క్ ఫోర్సు కార్యాలయంలో జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీఐ చంద్రశేఖర్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్యసమరంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. గాంధీజీ అడుగు జాడల్లో నడిచి, ఉక్కు మనిషిగా పేరు సంపాదించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వు ఇనస్పెక్టర్ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు రామకృష్ణ, బాలకృష్ణ, టాస్క్ ఫోర్సు సిబ్బంది, అటవీశాఖా అధికారులు పాల్గొన్నారు.

కుప్పం పున్నమి రెస్టారెంట్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి శవం కలకలం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం - కృష్ణగిరి జాతీయ ప్రధాన రహదారి పున్నమి రెస్టారెంట్ సమీపం లోని బ్రిడ్జి కింద గుర్తుతెలియని మృతదేహం ఉన్నట్లు స్థానికుల సమాచారం మేరకు కుప్పం అర్బన్ పోలీసులు సంఘటనా స్థలానికి కి చేరుకుని పరిశీలించారు. మృతుడు ఎవరు, ఎలా సంఘటన చోటుచేసుకుంది అన్నది కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ ఎస్సై శివకుమార్ తెలిపారు. మృతదేహాన్ని శవపరీక్షల నిమిత్తం కుప్పం ఏరియా ఆసుపత్రికి తరలించామన్నారు. సుమారు 4రోజుల క్రితం హత్య చేసి గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ పడవేసి ఉంటారనే కోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.